
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 237 విశాఖపట్నం, 05 జూలై 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఏపీకి పురంధేశ్వరి, తెలంగాణాకు కిషన్ రెడ్డి



### భాజపాలో పెనుమార్పులు

కమలదళంలో సంస్థాగత మార్పులు జరగబోతున్నాయని ముందు నుంచి అనుకున్నట్లుగానే బీజేపీ అధిష్టానం చేసింది. అలాగే తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిపై వచ్చిన చర్చలు కూడా నిజమయ్యాయి. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాల్లోని బీజేపీ అధ్యక్షులను సహా దేశంలోని మరో 3 రాష్ట్రాల్లో కూడా ప్రెసిడెంట్ పదవిలో మార్పులు చేస్తూ మంగళవారం కమలదళ అధినేత జేపీ నడ్డా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన ప్రకారం తెలురురాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ బీజేపీ సోము విర్రాజు స్థానంలో దగ్గుబాటి పురంధేశ్వరి.. తెలంగాణ బీజేపీకి బండి సంజయ్ స్థానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్నారు. ఇంకా జార?ండ్ బీజేపీ అధ్యక్షుడిగా బాబులాల్ మరాండి.. రాజస్థాన్‌లో గజేంద్రసింగ్ షెకావత్, పంజాబ్‌లో సునీల్ జాఖర్ కమలదళాన్ని నడిపించనున్నారు. ఇంకా ఈ మధ్యే ప్రధాని మోదీ బాటలో నడిచేందుకు బీజేపీలో చేరిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి జాతీయకార్యవర్గంలో చోటు లభించింది. అలాగే హుజురాబాద్ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కి తెలంగాణ ఎన్నికల కమిటీ చైర్మన్ పదవి దక్కింది.

తెలంగాణ బీజేపీ అధ్యక్ష

(మిగతా 2లో)

## భారతీయతను మీ వెంట తీసుకువెళుతున్నారు



### స్నేహవారధులుగా నిలవండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత దేశంలో చదువుకున్న ప్రతీ విదేశీ విద్యార్థి తమ విద్యాభ్యాసం ముగించుకుని తిరిగి వెళ్లే సమయంలో తమ వెంట జ్ఞానంతో పాటు, భారతీయతను తీసుకువెళ్లాలని ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ కుమార్ తుహిన్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన విదేశీ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు' ఎగ్జిట్-ఎంగేజ్‌మెంట్-ఈవినింగ్ (ఈ-3)' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహవారధులుగా విదేశీ విద్యార్థులు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. భారత దేశానికి విభిన్న దేశాలతో ఉన్న సత్సంబంధాలలో భాగంగా ఐసిసిఆర్ స్కాలర్‌షిప్‌లు అందిస్తూ విదేశీ విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేస్తున్న విధానం వివరించారు. దీని సహాయంతో విద్యార్థులు నూతన జ్ఞానాన్ని సంపాదించుకుంటూ, తమ సామర్థ్యాలను వృద్ధి చేసుకోవడం జరుగుతోందన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన విభిన్న దేశాలలో అనుబంధాలు బలోపేతం

(మిగతా 2లో)

## నగరంలో జివిఎంసి కమిషనర్ సుడిగాలి పర్యటన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ మంగళవారం నగరంలో దత్తయిలాండ్, బీచ్ రోడ్ లోని స్విమ్మింగ్ పూల్, ఎంవిపి, హనుమంతవాక జంక్షన్, హెచ్.బి. కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, మురళి నగర్, మ్యారియట్ హెూటల్ తదితర ప్రాంతాలను సందర్శించారు.

ఈ సందర్భంగా కమిషనర్ నగరంలో దత్తయిలాండ్ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా

(మిగతా 2లో)

## నేడు ఏబీవీపీచే పాఠశాలల బంద్‌కు పిలుపు

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం పాఠశాలలు బంద్‌కానున్నాయి. ఈ మేరకు జులై 5న పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపునిచ్చింది. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల అడ్డగోలు ఫీజుల దందాకు తెరదించేందుకే ఈ బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఏబీవీపీ ప్రకటించింది. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా టీచర్ల నియామకం చేపట్టాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. బుధవారం (జులై 5) చేపట్టే బంద్‌ను విజయవంతం చేయాలని ఏబీవీపీ పిలుపునిచ్చింది. రాష్ట్రంలో పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారంగా మారాయి. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో నిలువుదోపిడీ చేస్తున్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, డొనేషన్, కల్చరల్ యాక్టివిటీస్.. అంటూ రకరకాల ఫీజుల పేర్లతో తల్లిదండ్రులను వేధిస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.1 యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థ ఫీజులు దందాను విద్యాశాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తోందనే ఆరోపణలు సైతం వస్తున్నాయి. ఒకరిద్దరు విద్యార్థులకు టాప్ మార్కులొస్తే పెద్ద ప్రకటనలిస్తూ సామాన్యులకు ప్రభుత్వ పాఠశాలలపై అపనమ్మకం కలిగేలా వ్యవహరిస్తున్నాయి. మరోవైపు తెలంగాణలోనూ ఇదే తంతు జరుగుతుండటంతో ఏబీవీపీ గత నెలలో బంద్ నిర్వహించిన



(మిగతా 2లో)

## ఎన్నికల నిర్వహణలో బూత్ లెవల్ అధికారులదే కీలక పాత్ర

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజాస్వామ్యమైన భారతదేశ వ్యవస్థ ఎన్నికల నిర్వహణలో బూత్ లెవల్ అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక వి ఎమ్ ఆర్ డి ఏ చిల్డ్రన్ ఎరినా లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇఆర్‌ఓలు, ఎఇఆర్‌ఓలు, సూపర్ వైజర్లు మరియు బూత్ లెవల్ అధికారులకు "స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024" పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ మరియు డిఆర్‌ఓ శ్రీనివాస మూర్తి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఇప్పటి నుండే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అక్టోబరు, నవంబరు నెలల్లో ఎస్ ఎస్ ఆర్ డ్రాఫ్ట్ రిలీజ్ చేయవలసి వుంటుందని, వచ్చే సంవత్సరం జనవరి మాసంలో ఫైనల్ ఎస్ ఎస్ ఆర్ ప్రకటించవలసి వుంటుందన్నారు. అదే విధంగా ఎన్నికల నామినేషన్లకు 10 రోజుల ముందు వరకు ఓటర్ల కు సంబంధించి ధరఖాస్తులు స్వీకరించవలసి వుంటుందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నికల కమిషన్ ఆదేశముల మేరకు ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఓటర్ల జాబితా తయారులో వత్తిడికి లోను కాకుండా ఖచ్చితత్వంతో కూడిన జాబితాను తయారు చేయాలన్నారు. ఆగష్టు 2 మరియు 3 తేదిలలో కేంద్ర ఎన్నికల అధికారులు విశాఖపట్నం లో అన్ని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ గతంలో అంగన్ వాడీ టీచర్లను బూత్ లెవల్ అధికారులుగా వినియోగించేవారని, నేడు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వారిని వినియోగించడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో ఓటర్లను తొలగించడం/చేర్చడం/మార్పు చేయడం తదితర విషయాలపై పూర్తి విషయలను ధృవీకరించుకున్న అనంతరం ఓటరు జాబితాలో పొందుపరచాలన్నారు. బూత్ లెవెల్ అధికారులకు సుమారు 1500 వరకు ఓటర్ల జాబితా తయారు చేయాల్సి ఉంటుందన్నారు.

(మిగతా 2లో)

## విప్లవ జ్యోతి అల్లూరికి నగర మేయర్ ఘన నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విప్లవ జ్యోతి బ్రిటిషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన అల్లూరిని పుడమి ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో నిలిచే ఉంటారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా బీచ్ రోడ్ పార్కు హెూటల్ వద్ద అల్లూరి విగ్రహానికి జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ తో కలిసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ తెల్లదొరలను గడగడలాడించి గిరిజన హక్కులకై పోరాడిన మహెూన్నత వ్యక్తి అల్లూరిని, రవి అస్తమించని సామ్రాజ్యాన్ని సైతం గడగడలాడించి తెలుగు వాడి పౌరుషాన్ని బ్రిటిష్ ప్రభుత్వానికి చూపారని, అగ్గి దొర, మల్లు దొర అనే అనుచరులతో సాయుధ పోరాటాలు చేసి చివరకు బ్రిటిష్ వారి తూటాలకు బలై అమరుడు అయ్యారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కొరకు అతి చిన్న వయసు నుంచి ఎన్నో పోరాటాలు చేశారని, విశాఖ జిల్లా పాండ్రంగిలో 1897 సంవత్సరం జులై 4వ తేదీన జన్మించారని పేర్కొన్నారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి దేశ స్వాతంత్రానికి ఎనలేని కృషి చేశారని, బ్రిటిష్ సామ్రాజ్యానికి కంటి మీద కునుకు లేకుండా చేసిన మహెూన్నత వ్యక్తని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, ఉత్తర నియోజవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, వర్మ, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యదర్శి నల్లనయ్య, పర్యవేక్షక ఇంజనీర్లు కృష్ణారావు, సత్యనారాయణ రాజు, రవి, శ్యా%శీ%సన్ రాజు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఒకరు వెన్నుపోటు వీరుడు.. మరొకరు ప్యాకేజ్ శూరుడు.. చిత్తూరులో నిప్పులు చెరిగిన సీఎం జగన్

టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి నిప్పులు చెరిగారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. చిత్తూరు డెయిరీ వద్ద అమూల్ ప్రాజెక్ట్‌కు సీఎం జగన్ భూమిపూజ చేశారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు 75ఏళ్ల ముసలివ్యక్తి.. ఆయన రాజకీయ జీవితం ముగిసిపోతోందని అన్నారు. ఈ వయసులో కుప్పంలో ఇల్లుకట్టుకుంటారట.. 35ఏళ్ల తర్వాత ఇల్లు కట్టుకుంటానంటున్నారు చంద్రబాబు అని అటూ ఎద్దేవ చేశారు. కుప్పంలో పేదలకు ఇళ్ల కట్టిస్తోంది మా ప్రభుత్వం అని అన్నారు. చంద్రబాబు మద్దతుదారులపై కూడా జగన్ విమర్శలు గుప్పించారు. 1995-2004 వరకు చంద్రబాబు చిత్తూరుకు ఏం చేశారని ప్రశ్నించారు. బాబు భజన పార్టీలు, బృందాలు గుర్తుచేసుకోవాలన్నారు. కుప్పం ప్రజలు బైబై బాబు అంటున్నారని సెటైర్లు వేశారు. పప్పూ బెల్లానికి చంద్రబాబు రాష్ట్రవ్యాప్త డెయిరీలు అమ్మేశారని.. అమ్మింది కూడా దేవేందర్‌గౌడ్, నామా లాంటి సొంతమనుషులకే అని అన్నారు. తన వాళ్లకు సంస్థలను అమ్ముకుని ముడుపులు తీసుకున్నారని విమర్శించారు చంద్రబాబు. దేవుడి దయతో, మీ అందరి చల్లని దీవెనలతో ఈ రోజు ఇక్కడి నుంచి 2 మంచి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఏనాడో మూతబడిన అతి పెద్ద డెయిరీ.. చిత్తూరు డెయిరీని ఈ రోజు తెరిపించేందుకు నాంది పలుకుతున్నామన్నారు సీఎం జగన్. దేశంలోనే టాప్ 3 మెడికల్ కాలేజీల్లో ఒకటైన వెల్లూర్ సీఎంసీ, వెల్లూర్ మెడికల్ కాలేజీకి ఆనాడు దివంగత నేత రాజశేఖరరెడ్డి స్థలాన్ని కేటాయించి



ఇక్కడ ఆ మెడికల్ కాలేజీని తీసుకొచ్చేందుకు కలగన్నారు. ఆ మెడికల్ కాలేజీ నిర్మాణానికి 14 సంవత్సరాల తర్వాత మళ్లీ ఆయన బిడ్డ ఈ రోజు పునాది రాయి వేస్తున్నాడని గుర్తుచేశారు..

ఇదే చిత్తూరు జిల్లాలో నా పాదయాత్ర జరుగుతున్నప్పుడు ఒకప్పుడు ఇక్కడ చిత్తూరు డెయిరీ ద్వారా రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించేవి. అదే చిత్తూరు డెయిరీని 2022లో కుట్ర పూరితంగా మూసేశారన్నా అని చెప్పిన మాటలు నా కు ఈరోజుకూ గుర్తున్నాయి.

బ్రాహ్మణ అర్చక పురోహితుల ఆత్మీయ సదస్సు
తేది : 8-7-2023 శనివారం ఉదయం 10 గంటలకు
వేదిక : ఎస్.ఎన్.ఆర్. కళ్యాణ మండపం,
గోశాల జంక్షన్, సింహాచలం (హెచ్.పి.పెట్రోల్ బంక్ పక్కన)
ముఖ్యఅతిథి: శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు గారు
గౌరవ రాజ్యసభ సభ్యులు
విషయము : అర్చక, పురోహితుల సమస్యలు, పరిష్కారాలపై అవగాహన సదస్సు
నిర్వాహకులు : శ్రీ సూరంపూడి వీరభద్రరావు బృందం
విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక
ఫోన్ : 9393949345
ఆహ్వానము : విశాఖపట్నం జిల్లాలోని అర్చకులు, పురోహితులు, బ్రాహ్మణ పెద్దలు ఈ కార్యక్రమమునకు విచ్చేసి ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు జరుగు ఆత్మీయ సమావేశంలో పాల్గొని మధ్యాహ్న భోజనం స్వీకరించవలసిందిగా ఆహ్వానిస్తున్నాము.
సమన్వయకర్త : శ్రీ వంగూరి గణేశ్వరరావు, ఫోన్ : 9849276884.

(మొదటి పేజీ తరువాయిలు)

## ఏపీకి పురంధేశ్వరి, తెలంగాణాకు కిషన్ రెడ్డి

బాధ్యతలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అందుకోవడంతో.. ఆ పదవికి బండి సంజయ్ రాజీనామా చేశారు. ఇదిలా ఉండగా.. వచ్చే ఏడాది లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఇంకా మరి కొన్ని నెలల్లోనే రాజస్థాన్, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, 2024 జూన్ నాటికి ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు, అదే ఏడాది డిసెంబర్ నాటికి జార?ండ్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ముందు నుంచి ఆయా రాష్ట్రాల్లోని పార్టీ శ్రేణులను ఎన్నికల కోసం సంసిద్ధం చేయాలనే ఉద్దేశ్యంతో బీజేపీ అధిష్టానం ఈ విధమైన మార్పులు చేసిందని తెలుస్తోంది.

## భారతీయతను మీ వెంట తీసుకువెళుతున్నారు

అవుతాయన్నారు. విద్యను పూర్తిచేసుకుని స్వదేశాలకు వెళుతున్న విదేశీ విద్యార్థులతో ఐసిసిఆర్ తమ అనుబంధాన్ని, సత్సంబంధాలను కొనసాగించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతీ విద్యార్థికి భవిష్యత్ జీవన ప్రయాణంలో ఎటువంటి సహాయం అవసరమైనా అందించడానికి ఐసిసిఆర్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఐసిసిఆర్ జాతీయ స్థాయిలో నిర్వహించే విభిన్న కార్యక్రమాలను వివరించారు. ఏయూ సాధిస్తున్న ప్రగతిని ప్రశంసిస్తూ, పెద్దసంఖ్యలో విదేశీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం చేస్తున్న ఏయూ అధికారులను అభినందించారు. సాంస్కృతిక దౌత్య సంబంధాలను కొనసాగిస్తూ, స్నేహాన్ని ప్రసరింప చేస్తున్నామన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూలో నేడు 1007 మంది విదేశీ విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారన్నారు. 54 దేశాలకు చెందిన విద్యార్థులకు స్థానం కల్పిస్తూ మినీ ప్రంపచాన్ని ఏయూలో చూడటం జరుగుతోందన్నారు. విద్యలో సమగ్ర మార్పులను తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. స్టార్టప్,ఇంక్యుబేషన్ రంగాలను ప్రోత్సహిస్తున్న విధానం వివరిస్తూ, విదేశీ విద్యార్థులకు సైతం వీటిలో అవకాశాలు కల్పించడం జరుగుతోందన్నారు.

అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో విదేశీ విద్యార్థులకు వేక్సినేషన్ జరపించిన తొలి వర్సిటీగా ఏయూ ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమానికి సంపూర్ణ స్థాయిలో పనిచేస్తున్న విధానం వివరించారు. కార్యక్రమంలో జోనల్ డైరెక్టర్ సునీల్ కుమార్ సింఘ్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆసోసియేట్ డీన్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు ఐసిసిఆర్ తమకు అందించిన సహకారం, ఏయూలో తమకు లభించిన నాణ్యమైన విద్య పట్ల సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం ఐసిసిఆర్ గుర్తించిన బాలక్క నేతృత్వంతో కూచిపూడి నృత్య ప్రదర్శనలు, విదేశి విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి.

## నగరంలో జివిఎంసి కమిషనర్ సుడిగాలి పర్యటన

తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. బీచ్ రోడ్ లోని స్విమ్మింగ్ పూల్ ను సందర్శించి పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. తదుపరి గిరి ప్రదక్షిణ రోడ్లను పరిశీలించి పారిశుద్ధ పనులు వేగవంతం చేయాలని రోడ్లపై పేపర్ ప్లేట్లు అతుక్కుని ఉన్నాయని వాటిని నీటితో తడిపి హెయిర్ ప్రెషర్ తో తొలగించి మునుపటి రోడ్డు వల్లే ఆకర్షణీయంగా ఉండే విధంగా చూడాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

## నేడు ఏబీవీపీచే పాఠశాలల బంద్‌కు పిలుపు

సంగతి తెలిసిందే.

పేరుకు టెస్టులు నిర్వహిస్తున్నామని, ఈ టెస్టుల్లో పాసైతేనే అడ్మిషన్లు ఇస్తామని తల్లిదండ్రులను భయపెడుతున్నారు. కోరుకున్న స్కూల్‌లో సీట్లకోసం ఫీజు ఎంత అడిగినా లెక్కచేయడం లేదు.ఇక కార్పొరేట్ స్కూళ్లలోనైతే ఒలంపియాడ్, ఏసీ తరగతులు అంటూ ఒక్కో విద్యార్థికి రూ.50 వేల నుంచి రూ.75 వేల వరకు వసూలు చేస్తున్నారు. సెమీ రెసిడెన్షియల్ అడ్మిషన్లు, రెసిడెన్షియల్ అడ్మిషన్ల పేరుతో ఏకంగా రూ.1.80 లక్షల వరకు ఫీజులు రాబట్టుతున్నారు. వీటితో పాటు అదనంగా బస్సు ఫీజులు, యూనిఫాం, పుస్తకాలు అంటూ బాదుడు. వెరసి పిల్లల్ని చదివించడం పెద్దలకు తలకు మించిన భారంగా మారింది.

## ఎన్నికల నిర్వహణలో బూత్ లెవల్ అధికారులదే కీలక పాత్ర

ఈ రోజు శిక్షణా కార్యక్రమంలో విశాఖపట్నం సౌత్, గాజువాక, బీమిలి, పెందుర్తి అసెంబ్లీ నియోజక వర్గలలో విదులు నిర్వహించే ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు, సూపర్ వైజర్లు మరియు బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారని తెలిపారు. ఏకారణం చేతనైన ఈ రోజు హాజరు కాని వారు మరియు మిగిలిన అసెంబ్లీ నియోజక వర్గలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు రేపు నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

అంతకు ముందు అల్లూరి సీతారామ రాజు 126వ జయంతి సందర్భంగా అల్లూరి చిత్ర పటానికి పూలమాలాంకరణ చేసి ఘనంగా నివాళులు .

ఈ కార్యక్రమంలో డి ఆర్ ఒ శ్రీనివాస మూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారులు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, వి.యం.ఆర్.డి.ఎ. ఎస్టేట్ అధికారి లక్ష్మణా రెడ్డి, డిప్యూటి కలెక్టర్లు, ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు, సూపర్ వైజర్లు మరియు బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము, సింహాచలం ఈరోజు హుండీ లెక్కింపు

**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** నగదు: రూ.2,05,72,705/లక్షలు చొప్పున హుండీ ఆదాయం వచ్చినది. కానుకల రూపములో బంగారం: 000:100:500గ్రాములు, వెండి: 013 కేజీల 500గ్రాములు భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. హుండీ లెక్కింపు నకు ఆలయ కార్య నిర్వాహణాధికారి వి.త్రినాధ రావు ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి భ్రమరాంబ రమణమూర్తి రమేష్ నరసింహరాజు దేవాదాయ శాఖ అధికారులు ఇన్స్పెక్టర్ %ప్రాఖీ%- సిబ్బంది హుండీ లెక్కింపును పర్యవేక్షించారు దేవాలయ సిబ్బంది హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు

# జులై 10, 11 తేదీల్లో జరుగు 36 గం.ల అంగన్వాడి ధర్నాను జయప్రదం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న 36 గంటల ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ జగదాంబ వద్ద గల సిఐటియు ఆఫీసులో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్లపు తులసి లు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి గారు అంగన్వాడీలకు తెలంగాణ కంటే అధిక వేతనాలు చెల్లిస్తానని హామీ ఇచ్చారని, కానీ నేటికీ ఆ హామీ నెరవేర్చలేదన్నారు. కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్లో కోత విధిస్తుందన్నారు. అంగన్వాడీలు దేశంలో మాతా శిశు మరణాలను తగ్గించేందుకు తమ సాయి శక్తుల కృషి చేస్తున్నారని, బాలింతలకు, చిన్న పిల్లలకు, పౌష్టికాహారం అందిస్తున్నారని, ఇటువంటి వారికి ఏ విధమైన చట్టపరమైన హక్కులు లేకపోవడం అన్యాయం అన్నారు. 60 సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన తర్వాత ఏ విధమైన గ్రాట్యూటీ గాని, నష్టపరిహారంగాని లేకుండా ఖాళీ చేతులతో ఇంటికి వెళ్లిపోవలసిన పరిస్థితి ఉందన్నారు. దేశంలో సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, గ్రాడ్యుటీ ఇవ్వాలని, తీర్పునిచ్చిన అవి అమలు కావడం లేదన్నారు. అందుకే అంగన్వాడీలందరూ పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత వంటి కనీస హక్కుల కోసం పోరాడవలసి వస్తుందన్నారు. ఈ కాలంలో రాష్ట్రంలో రాజకీయ వేధింపులు రోజురోజుకీ పెరుగుతున్నాయన్నారు. వీటితోపాటు కొత్త కొత్త యాప్లను తీసుకొని వచ్చి అంగన్వాడీలపై పని భారం పెంచుతూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు. అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, ఐసిడిఎస్ ను రక్షించుకొనేందుకు బడ్జెట్లో నిధులు పెంచాలని, సంబంధం లేని యాప్లను రద్దు చేయాలని, పని భారం తగ్గించాలని, గ్రాడ్యుటీని అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, తదితర డిమాండ్లతో జులై 10,11 తేదీల్లో 36 గంటల పాటు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మహాధర్నా జరుగుతుంది. ఈ ధర్నలో పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎస్ జ్యోతేశ్వరరావు, అంగన్వాడి యూనియన్ నాయకులు శోభారాణి, వెంకటలక్ష్మి, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్‌లో రూ.5600 కోట్ల విలువైన 11 జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన నితిన్ గడ్కరీ



రాజస్థాన్‌లో, మొత్తం 219 కి.మీ. పొడవుతో, రూ.3,775 కోట్ల వ్యయంతో నిర్మించిన నాలుగు జాతీయ రహదారుల ప్రాజెక్టులను నితిన్ గడ్కరీ ఇవాళ ప్రారంభించారు. 48వ నంబర్ జాతీయ రహదారిపై కిషన్‌గఢ్-గులాబ్‌పుర సెక్షన్‌లో నిర్మించిన 6 వరుసల రహదారి, అజ్మీర్, భిల్వారా జిల్లాల ఆర్థిక, సామాజిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. గులాబ్‌పుర-చిత్తోర్‌గఢ్ సెక్షన్‌లో నిర్మించిన 6 వరుసల జాతీయ రహదారి, భిల్వారా %డ% చిత్తోర్‌గఢ్ జిల్లాల్లోని ఉదయపూర్, జైపూర్, కోట ప్రాంతాల అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఫతేనగర్ వద్ద, 162ఏ జాతీయ రహదారిపై నిర్మించిన 4 వరుసల ఆర్‌వోబీ, రైల్వే క్రాసింగ్ వద్ద వాహన రద్దీ సమస్యను పరిష్కరిస్తుంది.

సీఆర్ఐఎఫ్ కింద, మండ్రాయల్‌లో చంబల్ నదిపై నిర్మించిన హైలెవల్ వంతెనను కూడా కేంద్ర మంత్రి ఇవాళ ప్రారంభించారు. ఈ నిర్మాణంతో, రాజస్థాన్‌లోని మండ్రాయల్, కరౌలి, మధ్యప్రదేశ్‌లోని సబల్‌గఢ్ ప్రాంతాలు అనుసంధానం అవుతాయి.

రూ.1850 కోట్ల నిర్మాణ వ్యయంతో, మొత్తం 221 కి.మీ. పొడవుతో నిర్మించే 7 ప్రాజెక్టులకు కూడా శ్రీ నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. వీటి నిర్మాణం పూర్తయితే, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రదేశం నా థ్ ద్వా రా - ఉ ద య్ ఎ వ్ర ా ర్ విమానాశ్రయం మధ్య నేరుగా రాకపోకలకు ఉపయోగపడతాయి. ప్రతాప్‌గఢ్ బైపాస్ నిర్మాణం వల్ల నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుంది. రాస్ నుంచి బియోరా వరకు రహదారి నిర్మాణంతో భిల్వారా వైపు వాహనాలు అవాంతరాలు లేకుండా, సులభంగా వెళ్లగలుతాయి. దుంగార్‌పూర్, ఉదయ్‌పూర్, బాన్‌స్వారా ప్రాంతాల గిరిజన ప్రాంతాలకు కూడా వాహన రాకపోకలు మెరుగుపడతాయి. సంగవారా, గర్హిలో బైపాస్‌ల నిర్మాణంతో దుంగార్‌పూర్-బన్‌స్వారా మధ్య దూరం 10 కి.మీ. తగ్గుతుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా వన్యప్రాణుల రక్షణ కోసం కూడా నిర్మాణాలు చేపడతారు. బివార్-గోమతి రహదారిలోని తోడ్‌ఘర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో 13 జంతు అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు.

సీఆర్ఎఫ్ కింద, రాజస్థాన్‌లో రూ.2250 కోట్ల వ్యయంతో 74 కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఈ కార్యక్రమంలో ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల పనులు త్వరలో ప్రారంభం అవుతాయి.

## అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పార్లమెంటులో చూడాలన్నది భారతీయుల కల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు మన్యం వీరుడు, అల్లూరి. సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సీఎంఏ. జహీర్ అహ్మద్ పాల్గొని, ముందుగా అల్లూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ, అల్లూరి విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టాలని, 2002లో పార్లమెంటు ఆమోదం ఉండి కూడా ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం వారు పార్లమెం టులో సీతారామరాజు విగ్రహాన్ని పెట్టకపోవడం, చాలా బాధాకరమని, అల్లూరి విగ్రహాన్ని పార్లమెంట్లో చూడాలన్నదే భారతీయుల ఆశయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి, ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు సీతారామరాజు అని ఆయన తెలిపారు. అనంతరం పేదవారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ మహిళా సభ్యులు సుజాత, రత్న, ఉమాదేవి, నాగమణి , సావిత్రి మొదలైన వారు పాల్గొన్నారు.

# శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో అల్లూరి చిత్ర పటానికి నగర పోలీస్ కమిషనర్ శ్రీ డా. సి.యం.త్రివిక్రమ వర్మ, ఐ.పి.ఎస్.,గారు పుష్పమాల వేసి అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా సి.పి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో లిఅల్లూరి సీతారామరాజు గారు (1897 జూలై 4 - 1924 మే 7)లి ఒక మహొజ్వల శక్తి అనీ, అల్లూరి సీతారామరాజు ప్రజల తరుపున నిలబడి, వారిని చైతన్య పరిచి, స్వాతంత్ర పోరాటం వైపు నడిపించి, భారత దేశం స్వాతంత్ర సిద్ధికి కృషి చేసిన వారిలో ఒకరని ఉద్ఘాటించారు, అల్లూరి సీతారామరాజు ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీయతా భావాన్నీ, దేశభక్తినీ పురిగొల్పాయి అని తెలిపారు.

ఈ కార్యక్రమం లో సిపీ గారితో పాటుగా నగర పోలీసు ఉన్నతాధికారులు, కమిషనరేట్ సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని మన్యం వీరుడు, విప్లవ పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు గారికి నివాళులు అర్పించారు.

## పంచాంగం

బుధవారం 05-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : బ. విదియ రా. 12.51
నక్షత్రం : ఉత్తరాషాఢ ఉ. 08.50
వర్జ్యం : ప. 12.35 ల 02.05

## ప్రపంచ స్టార్టప్ ఆవారణం లో అభివృద్ధి చెందడానికి వీలు కల్పిస్తుంది

కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ప్రపంచ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో స్టార్టప్‌లు అభివృద్ధి చెందడానికి భారతదేశం యొక్క భారీ ఆర్థిక స్థాయి మరియు మార్కెట్ సామర్థ్యం కీలక పాత్ర పోషించాయని అన్నారు. ఈ రోజు హర్యానాలోని గురుగ్రామ్‌లో జరిగిన 'స్టార్టప్ 20 శిఖర్'లో శ్రీ గోయల్ ప్రసంగిస్తూ, ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో కలుపుకొని, సహాయక మరియు సుస్థిరమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడానికి ప్రపంచ ప్రయత్నం జరగాలని అన్నారు.

గోయల్ మాట్లాడుతూ, ఇది కేవలం కొన్ని దేశాల పాత్ర మాత్రమే కాదు, ఆవిష్కరణ మరియు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం అన్ని దేశాల సమిష్టి బాధ్యత అని అన్నారు. జీ20లో స్టార్టప్‌లపై చర్చల ప్రాముఖ్యతను ఎత్తిచూపిన మంత్రి, ఆలోచనల మార్పిడి, ఉత్తమ అభ్యాసాలు మరియు నిధుల యంత్రాంగాలను సులభతరం చేయడం మరియు పరిశోధన మరియు అభివృద్ధిలో సహకారాన్ని ప్రోత్సహించడంపై దృష్టి పెట్టాలని మంత్రి అన్నారు.

స్టార్టప్ 20 ఎంగేజ్‌మెంట్ గ్రూప్‌ను మంత్రి ప్రశంసించారు. విభిన్న అనుభవాలు మరియు విజ్ఞానంతో కూడిన ఈ సమిష్టి చర్యలు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి మరియు అంతరాలను తగ్గించడానికి ఉద్దేశించబడింది. స్థానికంగా మరియు అంతర్జాతీయంగా పాల్గొనేవారు తమ స్వంత స్టార్టప్ ప్రయాణాలను మరింతగా పెంపొందించుకోవడానికి మరియు వారి సంబంధిత దేశాలలో వాణిజ్య సంస్థల వృద్ధికి దోహదపడేందుకు విలువైన జ్ఞాపకాలు, అభ్యాసాలు మరియు అనుబందాలతో బయలుదేరుతారని శ్రీ గోయల్ ఆశాభావం వ్యక్తం చేశారు. స్టార్టప్ 20 ద్వారా భారతదేశం తన భాగస్వామ్య దేశాలతో సన్నిహితంగా ఉండటం ఆనందంగా ఉందని మరియు అనుభవాలను పంచుకోవడానికి మరియు భవిష్యత్తును పునర్నిర్మించే కొత్త తరం ఉద్యోగ సృష్టికర్తలను ప్రోత్సహించడానికి కలిసి పని చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి అన్నారు.

స్టార్టప్‌లకు ఆకర్షణీయమైన అత్యధిక యువ జనాభా సానుకూలత తో ఉత్తమ ప్రతిభ మరియు నైపుణ్యంతో భారతదేశం ఒక ప్రత్యేకమైన స్థానంలో ఉందని శ్రీ పీయూష్ గోయల్ సూచించారు. భారతదేశానికి ప్రత్యేకమైన స్టార్టప్ సంస్కృతి మరియు పెద్ద మార్కెట్ సామర్థ్యం ఉందని, ఇది స్టార్టప్‌లకు నిజంగా ప్రయోజనకరమని ఆయన అన్నారు.

స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో సాపేక్షంగా కొత్తగా ప్రవేశించిన భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా మారిందని మంత్రి అన్నారు. దేశం యొక్క ఆకాంక్షలు ఈ విజయానికి మించి విస్తరించి ఉన్నాయని, యువతలో మాత్రమే కాకుండా విభిన్న వయస్సుల వ్యక్తులలో కూడా వ్యాపార వ్యవస్థాపకతను పెంపొందించడంపై దృష్టి సారిస్తుందని శ్రీ గోయల్ తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా, భారతదేశంలోని 100,000 నమోదిత స్టార్టప్‌లు, 100 కంటే ఎక్కువ యునికార్న్‌లతో సహా, ఆరోగ్యం, ఆర్థికం మరియు వ్యవసాయం వంటి వివిధ రంగాలలో గణనీయమైన కృషి చేశాయని మరియు ఉపాధి అవకాశాలను సృష్టించి, ఆవిష్కరణలకు ఊతమిచ్చాయని ఆయన అన్నారు.

హర్యానా రాష్ట్రంలో ఆర్థిక శక్తిగా పేరొందిన గురుగ్రామ్, 100కి పైగా ఫార్చ్యూన్ 500 కంపెనీలు, ప్రముఖ టెక్ సంస్థలు మరియు అనేక స్టార్టప్‌లతో భారతదేశ స్టార్టప్ ఎకోసిస్టమ్ యొక్క ఉత్సాహ ప్రగతి ని ప్రదర్శిస్తుందని శ్రీ గోయల్ చెప్పారు.

# మానవసేవే మాధవసేవ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మానవసేవే మాధవసేవగా భావించి ప్రింట్ మీడియా పబ్లిషర్స్ ఎడిటర్స్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శ్రీ సింహాచలం లక్ష్మీ నృసింహస్వామి గిరి ప్రదక్షణలో పాల్గొంటున్న భక్తులకు ఉత్తరాంధ్ర సామజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సహకారంతో ఎంఎంటీసీ కాలనీ బస్సు స్టాప్ వద్ద ఉచిత ప్రసాద వితరణ కేంద్రం, సింహాచలంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు.సామాజిక సేవలో తాము కూడా భాగస్వామ్యం కావడం సంతృప్తిగా ఉందని ఫెడరేషన్ అధ్యక్ష,కార్యదర్శులు గొడవర్తి సూర్య భగవాన్, విప్పర్తి శ్రినివాస జగన్మోహన్ లు అన్నారు.ఫెడరేషన్ కోశాధికారి జనగం జోషి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని,ఈ బృహత్కార్యంలో తమకు సహకరించిన మహానుభావులందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఉదయ జ్యోతి పత్రిక ఎడిటర్ వంగూరి గణేష్,ఫెడరేషన్ సభ్యులు భాగ్యరాజ్, సూర్య ప్రకాష్ పట్నాయక్, తేజేష్ తదితరులు ఉత్సాహంగా భక్తులకు ప్రసాద వితరణ చేసారు.వైద్య శిబిరంలో ఉత్తరాంధ్ర వైద్యుల సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శ లోగిశ గణేష్,జోనల్ కోశాధికారి పచ్చిపులుసు కనకారావు,జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామ కోటేశ్వర రావు తదితరులు రాత్రంతా వైద్య సేవలందించి ఔషధాలను ఉచితంగా అందచేసి భక్తులకు ఉపశమనం కలిగించారు.

# స్త్రీలు వే ప్రొటీన్ తినొచ్చా?



ప్రొటీన్ షేక్ తీసుకుంటే కండలు తిరిగిన దేహం సొంతం అవుతుందని, కొవ్వు కరిగి మంచి షేప్ వస్తుందని ఎంతో మంది నమ్ముతుంటారు. వే ప్రొటీన్ తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు అంది, కేలరీలు తక్కువ తీసుకుంటామని అంటారు.

ప్రొటీన్లు కండరాలను రిపేర్ చేసి, వృద్ధి చెందేందుకు దోహదం చేస్తాయని అంటారు. వే ప్రొటీన్ సప్లిమెంట్లు ప్రొటీన్ షెక్స్, బార్‌ల రూపంలో లభిస్తాయి. అయితే కొందరు ఈ ప్రొటీన్ ను స్త్రీలు తీసుకోవద్దని, వే ప్రొటీన్ ఓ స్టెరాయిడ్ అని, ప్రొటీన్ కిడ్నీలను దెబ్బతీస్తుందని చెబుతుంటారు. అందులో ఎంత నిజం ఉంది, అవన్నీ అపోహలా.. నిజాలా అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

వే ప్రొటీన్ అంటే ఏంటి? వే ప్రొటీన్ అనేది పాల నుంచి తీసిన ప్రొటీన్. జున్ను తయారీ నుంచి మిగిలిపోయిన ద్రవం. ఇది మూడు రూపాల్లో లభిస్తుంది. వే ప్రొటీన్ కాన్సన్‌ట్రేట్, వే ప్రొటీన్ ఐసోలేట్, వే ప్రొటీన్ హైడ్రోలైసేట్. వే ప్రొటీన్ కాన్సన్‌ట్రేట్‌ను సాధారణంగా ఎక్కువగా మంది తీసుకుంటారు. ఇందులో 70 - 80 శాతం ప్రొటీన్ ఉంటుంది. వే ప్రొటీన్ ఐసోలేట్ అనేది స్వచ్ఛమైనది. ఇందులో 90 శాతం కంటే ఎక్కువ ప్రొటీన్ ఉంటుంది. వే ప్రొటీన్ హైడ్రోలైసేట్ అనేది అత్యంత ప్రాసెస్ చేసిన రూపం. ఇది తీసుకుంటే పోషకాలు త్వరగా శోషించబడతాయి.

30 గ్రాముల వే ప్రొటీన్‌లో ఉండే పోషకాలు: 120 కేలరీలు 24 గ్రాముల ప్రొటీన్ 2 గ్రాముల ఫ్యాట్ 3 గ్రాముల కార్బోహైడ్రేట్లు 1 గ్రాము చక్కెర విటమిన్లు, మినరల్స్, కాల్షియం, ఐరన్, విటమిన్ బి12 లాంటివి కూడా ఉంటాయి.

వే ప్రొటీన్ మరియు స్త్రీలు: మహిళలు కూడా వే ప్రొటీన్ ను తీసుకోవచ్చు. వారి ఆహారంలో ప్రొటీన్ తీసుకోవడం వల్ల పోషకాహార లోపం తలెత్తదు. అలాగే వే ప్రొటీన్ తీసుకుంటే స్త్రీలు పురుషుల్లాగా ఏం కనిపించరు. వే ప్రొటీన్ ను స్త్రీలు తీసుకోవద్దని చాలా మంది అనుకుంటారు. ఎందుకంటే స్త్రీలు కండలు పెంచితే పురుషుల్లా కనిపిస్తారని అపోహ. ఇది వారికి అవసరమైన పోషకాలు అందించడంలో సహాయపడుతుంది. ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవడంలో సహాయపడుతుంది. లీన్ కండర ద్రవ్యరాశిని నిర్మించడంలో, కండరాలని రిపేర్ చేయడంలో దోహదపడుతుంది.

వర్కవుట్ తర్వాత మాత్రమే వే ప్రొటీన్ తీసుకోవాలి! వర్కవుట్ తర్వాత మాత్రమే వే ప్రొటీన్ తీసుకోవాలన్నది చాలా మందికి ఉన్న అపోహ. వ్యాయామం తర్వాత ప్రొటీన్ తీసుకోవడం వల్ల కండరాలు రిపేర్ అవుతాయని, పెరుగుదలను మెరుగుపరుస్తాయన్నది నిజం. అయితే వే ప్రొటీన్ ను రోజులో ఎప్పుడైనా తీసుకోవచ్చు. అల్పాహారం సమయంలో తీసుకుంటే రోజుకు కావాల్సిన ప్రొటీన్ తీసుకోవడం పెంచడానికి సహాయపడుతుంది.

వే ప్రొటీన్ కేవలం అథ్లెట్లు, బాడీబిల్డర్లకు మాత్రమే: అథ్లెట్లు, బాడీ బిల్డర్లు ఎక్కువాగ వే ప్రొటీన్ తీసుకుంటారు. అయితే ఆహారంలో ప్రొటీన్ తీసుకోవడాన్ని పెంచాలనుకునే ప్రతి ఒక్కరూ వే ప్రొటీన్ తీసుకోవచ్చు. వే ప్రొటీన్ కండర ద్రవ్యరాశిని నిర్వహించడానికి సహాయపడుతుంది. వే ప్రొటీన్ తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలు, ఇతర పోషకాలను అందించడం ద్వారా మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

వే ప్రొటీన్ ఒక స్టెరాయిడ్: వే ప్రొటీన్ కేవలం ప్రొటీనే. స్టెరాయిడ్ కాదు. ఇందులో ఎలాంటి హార్మోన్లు ఉండవు. ఇందులో కేవలం ప్రొటీన్లు మాత్రమే ఉంటాయి.

వే ప్రొటీన్ కిడ్నీలను దెబ్బతీస్తుంది: పరిమితంగా వే ప్రొటీన్ తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మితంగా తీసుకోవడం వల్ల కిడ్నీ సమస్యలు రావు. అయితే పరిమితి దాటితే ఆరోగ్య సమస్యలు తలెత్తుయి.

# మధుమేహ నియంత్రణకు ఈ పానీయాలు



ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య ఎక్కువగా ఉంది. మన ఆహారం, జీవనశైలి ప్రభావం వల్ల మధుమేహం, అధిక రక్తపోటు వంటి వ్యాధులు రోజురోజుకూ మనల్ని ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా మధుమేహం ప్రజలలో సాధారణం. ప్యాంక్రియాస్ తక్కువ లేదా ఇన్సులిన్ ఉత్పత్తి చేయనప్పుడు ఈ దీర్ఘకాలిక వ్యాధి సంభవిస్తుంది.

మధుమేహం ప్రారంభమైతే, వైద్యుడిని సంప్రదించి మందులు తీసుకోండి. అయితే కొన్ని ఆహార నియమాలను పాటించడం ద్వారా సహజంగా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. శరీరంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకుంటే మధుమేహం పెద్ద సమస్య కాదు.

మధుమేహం నియంత్రణ పానీయాలు: 1. కాకరకాయ జ్యూస్ (బిట్టర్ గార్డ్ జ్యూస్) మధుమేహ వ్యాధిగ్రస్తులకు పొట్లకాయ రసం ఉత్తమమైన పానీయం. ఇది సహజంగా శరీరంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్‌ని సక్రియం చేస్తుంది. కరేలా జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరం చక్కెర ను తగినంతగా ఉపయోగించుకుంటుంది మరియు చక్కెరను కొవ్వుగా మార్చదు. బరువు తగ్గడంలో కరేలా జ్యూస్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించే చరాంటిన్ అనే ఏజెంట్‌ను సక్రియం చేస్తుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఎఫెక్టివ్ గా కంట్రోల్ చేస్తుంది.

2. మెంతి నీరు: మధుమేహాన్ని సహజసిద్ధంగా నియంత్రించేందుకు మెంతి నీరు ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మెంతి గింజల నీరు తాగడం మంచిది. 10 గ్రాముల మెంతి గింజలను నీటిలో నానబెట్టి ఆ నీటిని తాగితే శరీరంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. శరీరంలో కార్బోహైడ్రేట్లు మరియు చక్కెర స్థాయిలను గ్రహించడంలో సహాయపడుతుంది. శరీరంలో చక్కెరను సక్రమంగా వినియోగించుకోవడానికి కూడా మెంతి నీరు ఉపయోగపడుతుంది.

3. బార్లీ నీరు: బార్లీలో నీటిలో కరగని ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు బార్లీ నీటిని తాగడం చాలా మంచిది.

4. చమోమిలే టీ: ఇది డయాబెటిస్‌కే కాకుండా వివిధ దీర్ఘకాలిక వ్యాధులకు కూడా దివ్యౌషధం. ఇది యాంటీఆక్సిడెంట్ మరియు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కూడా కలిగి ఉంది మరియు శరీరంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. రోజూ క్రమం తప్పకుండా చమోమిలే టీ తాగితే, శరీరంలో ఇన్సులిన్ పరిమాణం సాధారణంగా ఉంటుంది. మీరు నిమ్మరసంతో చమోమిలే టీని త్రాగవచ్చు.

5. కూరగాయల రసం: ఆకుకూరలు, ముల్లంగి తదితర కూరగాయల జ్యూస్‌ని తయారు చేసి తాగవచ్చు.తక్కువ షుగర్ ఉన్న వారు కూరగాయల నుంచి జ్యూస్‌ని రెగ్యులర్‌గా తీసుకుంటే షుగర్ లెవెల్ అదుపులోకి వస్తుంది. అటువంటి కూరగాయల రసం తీసుకునేటప్పుడు, బదులుగా చక్కెరను ఉపయోగించవద్దు, కొంచెం ఉప్పు లేదా నిమ్మరసం పిండడం మంచిది.

6. మూలికల టీ: హెర్బల్ టీ లేదా గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవచ్చు. ఇది చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. మీరు భోజనం లేదా అల్పాహారం తర్వాత అర కప్పు హెర్బల్ టీని తాగితే, ఇన్సులిన్ స్థాయి మెరుగుపడుతుంది. మందార, అల్లం, పుదీనా, ఇవి ఉన్న హెర్బల్ టీ తాగడం మధుమేహానికి మంచిది.

7. గ్రీన్ స్మూతీస్: వేసవిలో కూడా గ్రీన్ స్మూతీలు మంచివి. పాలక్, చేదు వంటి కూరగాయలతో చేసిన స్మూతీలు ఆరోగ్యానికి చాలా మంచివి. ఈ స్మూతీలను ప్రొటీన్ పౌడర్ మరియు కొన్ని పండ్లతో కలిపి తీసుకోవచ్చు.

# అరటిపండు, బొప్పాయి కలిపి తింటున్నారా?



రోజుకో పండు తినండి ఆరోగ్యంగా ఉండండి అని పోషకాహార నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే కొంతమంది పండ్లను జ్యూస్, సలాడ్ రూపంలో తీసుకోవడనికి ఇష్టపడతారు. అయితే ఈ సలాడ్ తయారీలో రకరకాల పండ్లను కాంబినేషన్స్ ను ఉపయోగిస్తారు. తమ టెస్టుకు తగినట్లు .. ఆయా కాలంలో దొరికే పండ్లను సలాడ్ లో చేరుస్తారు. ఈ నేపథ్యంలో కొందరు అరటి పండు, బొప్పాయి ముక్కలను కూడా కలుపుతారు. ఇలా ఈ రెండు పండ్లను కలిపి తినడం వలన ఆరోగ్యమా.. అనారోగ్యమా ఏమంటున్నారో తెలుసుకోండి..

ప్రకృతి మనిషికి అందించిన ఔషధాలలో పండ్లు ఒకటి. వీటిని రెగ్యులర్ గా లేదా సీజన్ లో దొరికే పండ్లను ఆయా సీజన్ లో తినడం వలన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే సలాడ్ రూపంలో లేదా రకరకాల పండ్లను కలిపి తినే అలవాటు ఉంటె.. అరటి పండు, బొప్పాయి పండు కలిపి తింటారు. ఈ అలవాటు వలన కలిగే ఆరోగ్య సమస్యలు ఏమిటో తెలుసా..

సీజన్ తో పనిలేకుండా ఏడాదిపొడవునా దొరికే పండ్లలో అరటిపండు, బొప్పాయిలు ఉన్నాయి. వీటిని కలిపి తింటే ఆరోగ్యానికి మంచిదా అని ఆలోచిస్తే.. ఖచ్చితంగా ఆరోగ్యానికి చెడు చేస్తాయి అని సమాధానం వస్తుంది. అయితే ఈ రెండు పండ్ల కాంబినేషన్.. జీర్ణవ్యవస్థ పై ఆధారపడి ఉంటుంది.

వాస్తవానికి అరటి పండు, బొప్పాయి రెండు ఆరోగ్యానికి మేలు చేసేవే.. అయితే అరటి, బొప్పాయి రెండు భిన్నమైన స్వభావాన్ని కలిగి ఉంటాయి. కనుక వీటిని కలిపి తినడం వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడవచ్చు.. ముఖ్యంగా జీర్ణం తక్కువగా అయ్యేవారు తప్పని సరిగా అనారోగ్యాన్ని ఎదుర్కోవాల్సిందే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక ఈ రెండు పండ్ల కాంబినేషన్ తినకపోవడమే మంచిదని చెబుతున్నారు.

అరటిపండు, బొప్పాయి పండ్ల ముక్కలను సలాడ్ రూపంలో లేదా ఏ విధంగానైనా కలిపి తింటే వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అజీర్ణం, వాంతులు, వికారం, తలనొప్పి, గ్యాస్టిక్ ప్రాబ్లెమ్, అసిడిటీ, అలర్జీ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

ముఖ్యంగా ఆస్తమా, లంగ్స్ ప్రాబ్లెమ్స్, శ్వాసకోశ ఇబ్బందులను ఎదుర్కొంటున్నవారు ఈ పండ్ల కాంబినేషన్ ప్రమాదకమని చెప్పవచ్చు. ఉబ్బసం తీవ్రమయ్యే అవకాశం ఉంది.

ఉబ్బసం మరియు ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న రోగులు బొప్పాయి తినడం వల్ల తీవ్రమయ్యే అవకాశం ఉంది.

# కామెర్ల నుండి త్వరగా కోలుకోవాలంటే జంక్ ఫుడ్ కు దూరంగా ఉండండి



జండీస్.. దీనినే కామెర్లు అని కూడా అంటారు. ప్రతి ఒక్కరూ ఈ వ్యాధి గురించి తప్పక తెలుసుకోవాలి. ఈ వ్యాధి బారినపడ్డ వ్యక్తి చర్మం, కళ్ళలోని తెల్లసొన పసుపు రంగులోకి మారడం ప్రారంభమవుతుంది. మూత్రం రంగు కూడా పసుపు రంగులోకి మారుతుంది.

కామెర్లు వచ్చినప్పుడు ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే ఏ చిన్న నిర్లక్ష్యం చేసినా పరిస్థితిని మరింత దిగజార్చుతుంది. కామెర్లు ఉన్నప్పుడు, కొన్ని ఆహారాలు కాలేయంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని తినకూడదు. ఎందుకంటే ఇది కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది. కామెర్లు నుండి త్వరగా కోలుకోవడానికి వీలైనంత సాధారణ ఆహారాన్ని తినండి.


ఎక్కువగా టీ, కాఫీలు తాగకూడదని చాలా సార్లు వినే ఉంటారు. టీ, కాఫీలలో ఉండే కెఫిన్ ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా కామెర్లు ఉన్న రోగులకు కాఫీ, టీలను నివారించండి.

కామెర్లు ఉంటే, జంక్ ఫుడ్ తినడం పూర్తిగా మానేయండి ఎందుకంటే వాటిలో ఎటువంటి పోషకాలు లేవు, కాబట్టి అవి కొవ్వును పెంచడానికి మాత్రమే పనిచేస్తాయి, కామెర్లు కొవ్వును పెంచే ఆహారాన్ని తినకూడదు.

శుద్ధి చేసిన చక్కెరలో అధిక ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ ఉంటుంది. ఇది కాలేయంలో కొవ్వును నిల్వ చేయడానికి పనిచేస్తుంది. కాబట్టి కామెర్లు ఉంటే తక్కువ తీపి పదార్థాలను తినటం మంచిది. ఎందుకంటే దీన్ని ఎక్కువగా తినడం కాలేయానికి జీర్ణం కావడం కష్టం.

కామెర్లు ఉన్నవారు అరటిపండు తినకూడదు. అరటిపండులో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థకు ఆటంకం కలుగుతుంది. ఇది మీ శరీరంలో బిలిరుబిన్ స్థాయిని పెంచడానికి పనిచేస్తుంది. ఇది కామెర్లును మరింత పెంచుతుంది.

# ఈ మిశ్రమం రోజూ రాస్తే చర్మం నిగనిగలాడుతూ మెరిసిపోవడం ఖాయం



ఆధునిక పోటీ ప్రపంచంలో వివిధ రకాల ఆహారపు అలవాట్లు, జీవనశైలి, కాలుష్యం వంటివి అందంపై ప్రభావం చూపిస్తుంటాయి. వయస్సు మీరకుండానే వృద్ధాప్య లక్షణాలు రావడం, పింపుల్స్ వంటివి ఏర్పడి అసహజంగా కన్పించడం సాధారణమైపోయింది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే ఏం చేయాలి.

వాస్తవానికి సౌందర్య సంరక్షణకు మార్కెట్‌లో చాలా రకాల ఉత్పత్తులున్నాయి. చాలామంది మార్కెట్‌లో లభించే బ్యూటీ ఉత్పత్తులతో వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. విఫలమౌతుంటారు. ఒక్కోసారి దుష్పరిణామాలు ఎదురౌతుంటాయి. కారణం వీటిలో ఉండే కెమికల్స్. అందుకే సౌందర్య పరిరక్షణకు సహజసిద్ధ పద్ధతులను ఆశ్రయిస్తే మెరుగైన ఫలితాలుంటాయి. దీనికోసం ముల్తానీ మిట్టీ, తేనె కాంబినేషన్ అత్యుత్తమమైందిగా బ్యూటీషియన్లు చెబుతుంటారు. అనాదిగా ఈ విధానం అమల్లో ఉన్నదే. ఈ రెండూ చర్మానికి చాలా ప్రయోజనకరం. ఈ రెండూ కలిపి రాయడం వల్ల చాలా రకాల చర్మ వ్యాధులు దూరమౌతాయి. తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో పాటు మాయిశ్చరైజింగ్ గుణాలు కూడా చర్మ సంరక్షణకు అద్భుతంగా ఉపయోగపడతాయి. ముల్తానీ మిట్టీలో తేనె కలిపి రాయడం వల్ల చాలా సమస్యల్నించి విముక్తి పొందవచ్చు. ఈ రెంటినీ కలిపి ఎలా రాయాలి, ఎలాంటి ప్రయోజనాలున్నాయో విపులంగా పరిశీలిద్దాం..

ముల్తానీ మిట్టీ తేనె కలిపి రాయడం వల్ల పింపుల్స్ సమస్య దూరమౌతుంది. ఎందుకంటే ముల్తానీ మిట్టీ, తేనెతో ముఖంపై పేరుకునే అదనపు ఆయిల్, వ్యర్ధాలు దూరమౌతాయి. ఫలితంగా పింపుల్స్ సమస్య తగ్గిపోతుంది. పింపుల్స్ సమస్యతో బాధపడుతుంటే ముల్తానీ మిట్టీ, తేనె మిశ్రమం అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ క్రమం తప్పకుండా ముల్తానీ మిట్టీ, తేనె కలిపి రాయడం వల్ల ముఖంపై నిగారింపు వస్తుంది. చర్మం రంగు తేలుతుంది. ట్యానింగ్ సమస్యతో ఇబ్బంది పడుతుంటే రోజూ ముల్తానీ మిట్టీ, తేనె కలిపి రాసుకోవాలి. దీనివల్ల చర్మం మృదువుగా మారుతుంది. అంతేకాకుండా చర్మం డ్రై కాకుండా ఉంటుంది. చర్మాన్ని మృదువుగా, కోమలంగా చేస్తుంది.

ముల్తానీ మిట్టీలో కూలింగ్ గుణాలుంటాయి. దాంతో చర్మంలో మంట వంటి సమస్య పోతుంది. మీ చర్మం రెడ్‌నెస్ కూడా తొలగిపోతుంది. చర్మానికి కూలింగ్ చేకూరుతుంది. చర్మం నిగనిగలాడుతుంది. రోజూ క్రమం తప్పకుండా రాస్తే 5-6 వారాల్లోనే ఫలితాలు చూడవచ్చు. చర్మం నిగారింపు, ముఖంపై ముడతలు లేకుండా ఉండేందుకు ఉపయోగపడుతుంది. ముల్తానీ మిట్టీ, తేనె మిశ్రమం అద్భుతమైన యాంటీ ఏజీయింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది.

# లివర్‌పై ప్రతికూల ప్రభావం చూపించే పదార్ధాలు



ఆధునిక జీవన విధానంలో వివిధ రకాల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతుంటాయి. ఇందులో ప్రధానమైనవి అధిక రక్తపోటు, డయాబెటిస్, కొలెస్ట్రాల్. ఈ వ్యాధుల ప్రభావం నేరుగా లివర్, కిడ్నీలు, గుండెపై పడుతుంటుంది. లివర్‌పై ప్రతికూల ప్రభావమంటే ప్రమాదకరంగానే భావించాలి.

లివర్ అనేది మనిషి శరీరంలో అతి ముఖ్యమైన అంగం అనడంలో ఏమాత్రం సందేహం అవసరం లేదు. ఎందుకంటే మనం తీసుకునే ప్రతి ఆహారం ప్రభావం నేరుగా లివర్‌పైనే పడుతుంటుంది. ప్రస్తుత జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా లివర్‌పై ప్రతికూల ప్రభావం పడుతుంటుంది. ముఖ్యంగా మసాలా పదార్ధాలు, మాంసాహారం అతిగా తినడం, జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ వంటివి లివర్ ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి. జీవనశైలి సరిగ్గా లేకపోతే లివర్ పాడయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అందుకే హెల్తీ ఫుడ్ అనేది చాలా అవసరం. కొన్ని రకాల ఆహార పదార్ధాలు లివర్ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంటాయి. ఇలాంటి పదార్ధాలను గుర్తించి డైట్ నుంచి దూరం చేయాలి.


లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని పదార్ధాలను డైట్ నుంచి దూరం చేయా ల్సిందే. అందులో ముఖ్యమై నవి జంతు ఉత్ప త్తులు. వాస్తవానికి జంతు ఉత్పత్తులనేవి ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుస్తుంటాయి. అయితే పరిమితి మించి తీసుకుంటే చెడు ప్రభావం పడుతుంది. ఎందుకంటే ఇందులో శాచ్యురేటెడ్ ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. వెన్నతో సహా పాలు తీసుకోవడం లివర్‌కు మంచిది కాదు. లివర్ ఆరోగ్యంపై ప్రతికూలం ప్రభావం పడుతుంది.

లివర్ ఆరోగ్యాన్ని వెంటనే పాడు చేసేది ఆల్కహాల్. ఇది మీ ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ఆల్కహాల్ అనేది నెమ్మదిగా మీ ఆరోగ్యాన్ని పాడు చేస్తుంటుంది. అందుకే లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలి. మద్యం లివర్‌తో పాటు ఆరోగ్యానికి కూడా హానికరమే. అందుకే మద్యపానం వదిలితే ఆరోగ్యం లక్షణంగా ఉంటుంది. సకల సమస్యలకు మూలకారణం మద్యపానం, ధూమపానాలే. స్వీట్స్ ఎక్కువగా తీసుకోవడం కూడా మంచిది కాదు. ఆరోగ్యానికి హాని కల్గిస్తాయి. షుగర్‌ను ఫ్యాట్‌గా మార్చడం లివర్ చేసే పని. ఎక్కువ స్వీట్స్ లేదా షుగర్ తినడం వల్ల ఎక్కువ ఫ్యాట్ ఉత్పత్తి అవుతుంది. ఈ పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే ఫ్యాటీ లివర్ వ్యాధి పెరుగుతుంది. అనారోగ్యం బాధిస్తుంది. స్థూలంగా చెప్పాలంటే లివర్ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది.

# గ్రీన్ ఆపిల్ ప్రయోజనాలు ఏంటో తెలుసా?

ప్రతి రోజు ఒక ఆపిల్ తినడం వల్ల డాక్టర్ కి దూరంగా ఉండవచ్చు అంటూ ఉంటారు. ఆరోగ్యానికి అద్భుత ఔషదం ఆపిల్ అనడంలో సందేహం లేదు. యాపిల్ లో ఉండే పోషకాలు మరియు ఇతర హెల్త్ బెనిఫిట్స్ గురించి ఇప్పటి వరకు మనం చాలా సార్లు చూశాం. అయితే ఎరుపు ఆపిల్స్ తో పోల్చితే గ్రీన్ ఆపిల్స్ తో రెట్టింపు ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

ముఖ్యంగా పలు ప్రమాదకర వ్యాధులు మరియు అనారోగ్య సమస్యల నుండి గ్రీన్ ఆపిల్ బయట పడేస్తుంది. అంతే కాకుండా అలాంటి అనారోగ్య సమస్యలకు దూరంగా ఉంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజు కాకున్నా కనీసం వారం లేదా



పది రోజులకు ఒక గ్రీన్ ఆపిల్ చొప్పున తింటే ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

**గ్రీన్ ఆపిల్ ప్రయోజనాల విషయానికి వస్తే..** గ్రీన్ ఆపిల్స్ రోజు తినే వారికి యాంటీ ఆక్సిడెంట్లు మరియు డీటాక్సిఫైయింగ్ ఏజెంట్లు ఎక్కువగా ఉంటాయి. అవి శరీరం నుండి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తాయి. తద్వారా హెపాటిక్ పరిస్థితి నుండి కాలేయాన్ని కాపాడుతుంది. అందుకే గ్రీన్ ఆపిల్ కాలేయానికి ప్రయోజనకారి అనడంలో సందేహం లేదు.

గ్రీన్ ఆపిల్ తినడం వల్ల మానసికంగా దృడంగా మారడంతో పాటు పలు మానసిక సమస్యల నుండి కూడా దూరంగా ఉండవచ్చు. ముఖ్యంగా అల్జీమర్స్ వ్యాధి ఉన్న వారు గ్రీన్ ఆపిల్ తినడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు.

ఇంకా ఎముకల పటుత్వం కోసం, జీర్ణ క్రియ మెరుగు పడటం కోసం, కంటి చూపు మెరుగు పడటం కోసం లేదంటే కంటి చూపు తగ్గకుండా ఉండటం కోసం కూడా గ్రీన్ ఆపిల్స్ ఉపయోగపడుతాయి.

క్రమం తప్పకుండా గ్రీన్ ఆపిల్స్ తినడం వల్ల ఊరిపితిత్తుల్లో ఉండే చెడు పదార్థాలు మరియు ఇతర అనారోగ్య సంబంధిత కారకాలు తొలగి పోతాయి అంటూ ప్రయోగాత్మకంగా నిరూపితం అయ్యిందని వైద్యులు పేర్కొన్నారు. మొత్తానికి ఎర్రటి ఆపిల్స్ మాత్రమే కాకుండా అప్పుడప్పుడు గ్రీన్ యాపిల్స్ కూడా తినడం ఆరోగ్యానికి చాలా మంచిది అంటూ నిపుణులు చెబుతున్నారు.

# విద్యార్థులకు విజ్ఞానం

▶ పర్యావరణం అనేది జీవుల పర్యావరణ కారకాల యొక్క సంపూర్ణత - ఇది ఎవరి ప్రకటన?- ఎ. యుక్తమైనది

▶ పర్యావరణ నిర్ణయవాదం యొక్క ఘాతకుడు ఎవరు?- కార్ల్ రిట్టర్

▶ 2002 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి ఏ విషయంగా అంతర్జాతీయ సంవత్సరంగా ప్రకటించింది? - సుస్థిర అభివృద్ధి

▶ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఏ తేదీన జరుపుకుంటారు? - జూన్ 5

▶ పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి, అటవీ విస్తీర్ణం ఎంత శాతం ఉండాలి? - 33 %

▶ నది కాలుష్య స్థాయిని దీని ద్వారా కొలుస్తారు? - BOD

▶ ప్లాంట్లలో నీటి సేకరణ ఎవరి ద్వారా జరుగుతుంది? - Xylem

▶ వన్యప్రాణి సంరక్షణ చట్టం ఎప్పుడు రూపొందించబడింది?- 1972లో

▶ అటవీ సంరక్షణ చట్టం ఎప్పుడు చేయబడింది? -1980లో

▶ పర్యావరణ పరిరక్షణ చట్టం ఎప్పుడు రూపొందించబడింది? - 1986

▶ నీటి సంరక్షణ మరియు కాలుష్య నియంత్రణ చట్టం ఎప్పుడు రూపొందించబడింది? - 1974

▶ పర్యావరణ పరిరక్షణ అనేది ప్రాథమిక విధి, ఏ ఆర్టికల్‌లో దీనిని ప్రస్తావించారు మరియు ఏ రాజ్యాంగ సవరణ కింద జోడించారు? - 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 51ఎ

▶ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ ఎక్కడ ఉంది? - భోపాల్ లో

▶ అటవీ పరిశోధనా సంస్థ ఎక్కడ ఉంది? - డెహ్రాడూన్

▶ రెయిన్ ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఎక్కడ ఉంది? - జోర్హాట్ (అస్సాం)

▶ జెనెటిక్స్ మరియు ట్రీ బ్రీడింగ్ ఇన్‌స్టిట్యూట్ ఎక్కడ ఉంది? - కోయంబత్తూరు

▶ ఉత్పాదకత కేంద్రం ఏ నగరంలో ఉంది? - రాంచీ

▶ భారతదేశంలో మొదటి అటవీ విధానాన్ని ఎప్పుడు రూపొందించారు? - 1894లో

▶ రాబందుల సంరక్షణ పథకం ఎప్పుడు ప్రారంభించబడింది? - 2006లో

▶ గోండు పరిరక్షణ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమైంది? - 1987లో

# జగనన్న సురక్ష పథకాన్ని వివరించిన దాడి రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకాన్ని 80 వ వార్డు 21, 23, సచివాలయాల పరిధిలో గల మరిడిమాంబ అమ్మవారి గుడి వద్ద వైసిపి అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రారంభించారు. 80 వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రత్నాకర్ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసుకురావాలనే ఉద్దేశంతో జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ, వాలంటరీ వ్యవస్థను ప్రారంభించి నూతన శకానికి నాంది పలికిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అన్నారు. జగనన్న సురక్ష పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల యొక్క సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరించడం. ప్రజలకు కావలసిన వివిధ సర్టిఫికెట్లను, పథకాల విషయంలో ఉన్న ఇబ్బందులను వాలంటీర్ల ద్వారా సచివాలయాలకు చేరవేసి వీలైనంత తొందరగా పరిష్కరిం చుటకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకం యొక్క లబ్ధిదారుల ను గుర్తించి తరతమ భేదం లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారు అన్నారు. ప్రతినెల 1వ తారీఖున వాలంటీర్ల ద్వారా అవ్వ తాతలకు పెన్షన్ కానుక అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కొణతాల మురళీకృష్ణ, జీవీఎంసీ కమిషనర్ వెంకటరమణ డిప్యూటీ తాసిల్దార్ శ్రీరామ్ మూర్తి మల్ల రాజా, కర్రీ శివన్నారాయణ, సిలపరిశెట్టి బాబి, జీవీఎంసీ ఆర్.ఐ మర్ర శేఖర్ కర్రీ మోది నాయుడు, కర్రీ అప్పాజీ,కొణతల పరదేశి నాయుడు, రేభక ఇంద్ర కుమార్, కోటిపల్లి శ్రీను, పాలిమేర ఆదిబాబు, మైపాల పరమేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# సమరసత సేవ ఫౌండేషన్ మండల సమావేశం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం రావాడ పంచాయతీ ధర్మారాయుడుపేట గ్రామంలో సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కేంద్రంగా మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు మాట్లాడుతూ ముందుగా వ్యాసపూర్ణిమ శుభాకాంక్షలు తెలిపారు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు అందించిన మహా రుషి వేదవ్యాసుడు. అటువంటి ఈ భారతదేశం సంస్కృతీ సంప్రదాయాలకు పెట్టిన పేరు. దేవాలయం కేంద్రంగా ధార్మిక జట్టు ఏర్పడి నెలకొకసారి దేవాలయం కేంద్రంగా సామూహిక హరతి చేయాలని అన్నారు.

మండలం కన్వీనర్ దాలిబోయన సంజీవరావు మాట్లాడుతూ పంచాయతీ కేంద్రంగా గ్రామ ధార్మిక జట్టు సమావేశం, దేవాలయం కేంద్రంగా సత్సంగము, ప్రతీ పౌర్ణమికీ గ్రామం అంతా కలిసి సామూహిక హారతి, ప్రతీ ఏకాదశికీ దేవాలయం కేంద్రంగా నగర్ సంకీర్తన, నెలకొకసారి దేవాలయం కేంద్రంగా గుడి కమిటీ సమావేశం, సేవా కార్యక్రమాలు అందరినీ కలుపుకొని చేయాలని తెలిపారు. మండలం కమిటీ సభ్యులు మూడు, నాలుగు పంచాయతీ బాధ్యతలు తీసుకోని దేవాలయం కేంద్రంగా చేయవలసిన పనులు ధార్మిక జట్టు, దేవాలయం కమిటీకి నెలవారీ కార్యక్రమాలు చెప్పి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు సమ్మింగ నాగమణి, మోటూరు నూక రత్నం, మోటూరు లక్ష్మి, దేవి , మండలం సహకన్వీనర్ పైల శ్రీను, ఏ రమణమూర్తి, కె ఈశ్వరరావు, యమ్ వీరు నాయుడు, పి నాగరాజు, పరవాడ సబ్ డివిజన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమస్య రహిత గ్రామాలను నిర్మిద్దాం: మంత్రి అమర్‌నాథ్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గంలోని గ్రామాలలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి మండలం బవులవాడ పంచాయతీ దర్జీ నగర్ గ్రామంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు నేతృత్వంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అమర్నాథ్ పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ%శీ% అందజేసిన పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వ పథకాలు, ముఖ్యంగా పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా? అని లబ్ధిదారులను ప్రశ్నించగా, ప్రతినెల 1వ తేదీనే పింఛన్లు తీసుకొచ్చి ఇంటికి ఇస్తున్నారని లబ్ధిదారులు చెప్పారు. దీనిపై మంత్రి స్పందిస్తూ జనవరి నుంచి 3000 రూపాయలు పెన్షన్ అందుకుంటారని చెప్పారు. కాగా ఈ గ్రామంలో మురుగునీటి వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలన పడుతున్న ఇబ్బందులను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అమర్నాథ్ స్పందించికాలువల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు ప్రకటించారు. దీంతో దర్జీ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో మరికొన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు మంత్రి అమర్నాథ్‌ను కోరారు. తను గ్రామాలను పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన సమస్యలన్నిటిని పరిష్కరిస్తూ వస్తున్నానని, ప్రజలు మరికాస్త ఓపిక పడితే అన్ని సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపిస్తాను అని అమర్నాథ్ చెప్పారు. దర్జీ నగర్ గ్రామ ప్రజలు అమర్నాథ్‌కు అడుగడుగునా నీరాజనాలు పలికారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ దర్జీ నగర్ లో 19 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ డ్రైన్లను ప్రారంభించారు. ఆ తర్వాత బవులవాడలో పది లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ కాలువలు, రోడ్లను మంత్రి ప్రారంభించారు. సుమారు పది లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఇంటింటి కొళాయిలకు అవసరమైన పైప్ లైన్లను మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా రావుగోపాలరావు కాలనీలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. పార్టీ కార్యకర్త నక్కిన సోమేశ్వరరావు కిడ్నీ వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని మంత్రి అమర్నాథ్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అమర్నాథ్ వెంటనే సంబంధిత వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్య సహాయం అందిస్తామని మంత్రి అమర్నాథ్ సోమేశ్వరరావుకు హామీ ఇచ్చారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్యం అంటే ఏమిటో కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంతో పోల్చి చూస్తే గ్రామాలలో మౌలిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయని అన్ని వర్గాల వారికి ఉపాధి అవకాశాలు లభించాయని మంత్రి అమర్నాథ్ చెప్పారు. విద్య, వైద్యంతో పాటు వ్యవసాయ రంగాలను గతంలో ఎన్నడూ లేనివిధంగా తీర్చిదిద్దారని ఆయన అన్నారు. గతంలో ప్రతి చిన్న వైద్య పరీక్షకు దూరాభారం వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు ఇళ్ల వద్దకే వైద్యులు వచ్చే సదుపాయాన్ని జగన్మోహన్ రెడ్డి కల్పించారని ఆయన చెప్పారు. మంచి చేసే ముఖ్యమంత్రిని మరువద్దని, ప్రజలు ఆయనను మనసులో పెట్టుకొని మళ్ళీ గెలిపించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

# వంగవీటి, అల్లూరిలకు నివాళులు అర్పించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, పేదల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా జయంతుల సందర్భంగా స్థానిక తుమ్మపాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహనరంగ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి అల్లూరి



**విజయనగరం :** జిల్లా పరిషత్ చైర్మన్ వారి కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాల వేసే ఘన నివాళులర్పించిన జిల్లా పరిషత్ చైర్మన్ మరియు విజయనగరం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను).

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూ, తెల్లదొరల దురాగతాలకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగసిపడ్డ ఉద్యమ కెరటం అల్లూరి సీతారామరాజు అని అన్నారు. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి, తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుని చరిత్ర రాబోయే తరం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

# అనవసరపు మెడికల్ టెస్ట్ లు, ఆయుర్వేదం ముసుగులో అడ్డగోలు వైద్యం చేస్తున్న వారిపై నిఘా సంస్థలచే దర్యాప్తు జరిపించాలి

## జాయింట్ కలెక్టర్‌కి మోసపోయిన రోగుల విజ్ఞప్తి

**విజయవాడ, జులై.4 (ఆర్ ఎన్ ఐ ) :** ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలందించి ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెంచాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సూచించారు.

ఇటీవల కృష్ణా జిల్లా చల్లపల్లిలో సామూహిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వసతులను ఆమె క్షుణంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీల వివరాలను ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసిన కేసుల్లో సాధారణ ప్రసవాల వివరాలను, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్‌ను పరిశీలించి మందుల రికార్డులను పరిశీలించారు. అలాగే అవుట్ పేషెంట్ రిజిస్టర్‌ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.

గత రెండు సంవత్సరాలుగా ఈ ఆసుపత్రిలో డెలివరీ కేసులు నమోదు కాకపోవడంపై జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. జనరల్ సర్జన్ ఎందుకు ఇక్కడ నియమించబడలేదు అని జాయింట్ కలెక్టర్ అడిగారు. డెలివరీ కేసులు మెడికల్ ఆఫీసర్ చూడరా అని ఒక వైద్యురాలిని జేసి ప్రశ్నించగా, ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేదని అన్నారు. అందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ తాను ఎంబిబిఎస్ చదువుకున్న డాక్టర్‌ను అని మెడికల్ ఆఫీసర్లు ప్రసవాలు చేయవచ్చని జవాబు ఇచ్చారు. ఈ చర్యపట్ల చల్లపల్లి, దాని చుట్టుప్రక్కల గ్రామాలలోని పేద ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేసారు.

ఇలా ఉండగా స్వయంగా డాక్టర్ కూడా అయిన జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ జోక్యం చేసుకుని జిల్లాలో పలు చోట్ల అవసరం వున్నా, లేకున్నా కూడా కొందరు వైద్యులు ఖరీదైన సి.టి.స్కాన్, ఎం.ఆర్.ఐ లాంటి టెస్టులు రాస్తూ పేద రోగులపై భారాన్ని మోపుతున్నారని, పైగా జిల్లా కేంద్రంలోనే అత్యాశాపారులైన కొందరు ఆర్.ఎం.పి.లు, ఆయుర్వేద వైద్యం చేసేవారు కూడా నిబంధనలను విస్మరించి అర్హతార్హతలు మరచి ఇలాంటి ఖరీదైన టెస్టులు రాయటంతో వేలల్లో లేబ్స్ నుండి కమిషన్లు గుంజుకునే దారుణం జరుగుతోందని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేసారు. కొందరు తక్కువ తనిఖీ ఫీజు తీసుకుంటున్నట్లు భ్రమలు కల్పించి అర్హతలు లేకున్నా ఇలా టెస్టులు రాసి భారీగా కమిషన్లను



ఇటీవల చల్లపల్లిలోని ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి మీడియాతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్

దండుకోవటమేనని ఆరోపిస్తున్నారు. అసలు ఈ టెస్ట్ రిపోర్ట్ లు స్టడీ చెయ్యటమే ఎక్సపర్ట్ వైద్యులకు సవాలుగా వుంటుందని అలాంటిది ఆర్.ఎం.పి, ఆయుర్వేద వైద్యులకు ఈ రిపోర్టలను తనిఖీ చేసే సామర్థ్యం గాని, అలోపతి మందులను ఇచ్చే అర్హత గాని లేవన్నారు. తనిఖీ చేయించుకుని వచ్చిన రోగులకు ఇలాంటి అర్హతలేని వైద్యులు ఏమందులు ఇస్తారు అని ప్రశ్నించారు. అనవసరంగా ఎం.ఆర్.ఐ. లాంటి టెస్టులకు, కంపెనీ ఔషధాలు కాకుండా స్వంతంగా తయారు చేసిన ఔషదాలను వేల రూపాయలు ఖర్చు చేసి వాడినా వ్యాధి తగ్గని పేషంట్లు తమ ఆవేదన వ్యక్తం చేసారు.

ఈ విషయంపై మచిలీపట్టణము లోని ఒక సీనియర్ ఆయుర్వేద వైద్యుడు వివరణ ఇస్తూ పవిత్రమైన, ప్రాచీనమైన ఆయుర్వేద వైద్యాన్ని డబ్బు ఆశతో కొందరు పెడదారి పట్టిస్తున్నారనేది కొంత నిజమేనని, ఇప్పటికే 1972 ఫారెస్ట్ యాక్ట్ క్రింద అడవులనుండి వనమూలికల సేకరణ కష్టంగా మారి స్వచ్ఛమైన మూలికలు దొరికినప్పటికి వాటి ధరలు కూడా పెరిగాయని, ఇదే సమయంలో మెడిసినల్ ప్లాంట్స్ సాగు చేస్తున్న కొందరు రసాయిన ఎరువులు వాడటంతో ఆయుర్వేద ఔషదాల కల్తీ జరిగి నాణ్యత తగ్గిందని ఆ వైద్యుడు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలా ఉండగా అత్యాశాపరులైన కొద్దిమంది వైద్యులు, తమవద్ద వేలల్లో చెల్లించి నెలలతరబడి వైద్యం చేయించుకున్న రోగులకు ఎంతకాలం మందులు వాడినా, కార్పొరేట్ ఆసుపత్రి కంటే కూడా ఎక్కువ చెల్లించినా తగ్గలేదని నిలదీస్తే, తమ స్వంతతయారీ మందుతో పాటు సంభందిత వ్యాధికి సూటయ్యే అలోపతి మందులు, పెయిన్ కిల్లర్స్, గ్యాస్ టాబ్లెట్స్, హార్మోన్ టాబ్లెట్లు నూరి ఖాళీ క్యాప్సూల్ గొట్టాల్లో కూర్చి ఇవ్వటం జరుగుతోందన్నారు. కొన్ని సార్లు అవి వికటించిన సందర్భాలున్నాయని పలువురు చెప్పారు. వ్యాధి నిర్ధారణ తెలియని, వ్యాధిపై అరకొర పరిజ్ఞానంతో ఏదో ఆయుర్వేద మందులు దీర్ఘ కాలం ఇవ్వటం వలన ఆ వ్యాధి మరింత ముదిరి, ప్రాణాలతో బయటపడి, విజయవాడ కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి బ్రతికి బయటపడిన సందర్భాలున్నాయని ఒక ఆయుర్వేద డాక్టర్ భాదితులు పలువురు చెప్పారు. ఒక వైపు భారత ప్రభుత్వం సాంప్రదాయక, అధునిక విధానాలు రెండిటిని ముందుకు తీసుకెళ్లతూ ఆయుష్, యోగాల శక్తిని గుర్తించి ప్రజల ఆరోగ్యం కోసం బృహత్తర చర్యలు చేపడుతోంది. అన్ని రకాల వైద్య విధానాలను కలుపుతూ చేస్తున్న ప్రయత్నాన్ని కేంద్రప్రభుత్వం పరిశీలించి, భారత సాంప్రదాయక వైద్య విధానాన్ని కేంద్రం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖమంత్రి డా. మనసుఖ్ మాండవియా, జాతీయ ఆయుష్ మిషన్ కార్యక్రమంలో చెప్పటం జరిగింది. ఆయుష్ ఆరోగ్య మంత్రిత్వశాఖలు సంయుక్తంగా భారత సాంప్రదాయక వైద్య విధానం మన జాతి బలం అన్న విషయం ప్రపంచం యావత్ ఆమోదించేలా చేసి మంచి వైద్యం చౌకగా అందించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి గండికొడుతూ కొందరు ఆయుర్వేద, ఆర్.ఎం.పి.లు తమ మిడిమిడి జ్ఞానంతో అర్హతని మరచి, నిభందనలకి నీళ్ళోదలి అక్రమ అర్జన కోసం (అందరు అలా లేరు. ఎందరో అంకితభావవం తో ఈ వైద్యం అందించే మహాను భావు లున్నారు కూడా ) ఇలా అడ్డమైన అడ్డదారులు తొక్కుతూ రోగులను మానసిక అశాంతిలోకి నెట్టి, వేల నుండి లక్షల్లో డబ్బులు తీసుకుంటూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడటమే కాకుండా, ఆర్థికంగా క్రుంగదీయటం లాంటి చర్యలపై కూడా వైద్యానిపుణురాలు కూడా అయిన జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ తగిన చర్యలు తీసుకుని తనిఖీ అధికారులను నియమించి ముందు ఎం ఆర్ ఐ, సి టి స్కాన్, అల్ట్రా సౌండ్ లాంటి కేంద్రాలపై దాడులు జరిపేలా ఆదేశాలు ఇమ్మని మనవి చేసుకున్నారు. అన్ని ఆర్.ఎం.పి.లు, అన్ని ఆయుర్వేద వైద్యులు రికమెండ్ చేసిన లెటర్లు, వారు పొందిన కమిషన్లు బయట పడతాయని అలాగే ఆర్.ఎం.పి, ఆయుర్వేద ఆసుపత్రులపై నిబనంధనలకు విరుద్ధంగా ఔషధాలు తయారు చేస్తూ అడ్డగోలు సంపాదనకు అలవాటైన వారి వివరాలు బయటపడతాయని పలువురు జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ కి మనవి చేస్తున్నారు.

# "ర"కీ "ఱ"కి మధ్య తేడా ఏమిటి?

తెలుగు భాష చాలా విశాలమైనది. అక్షరం మారితే అర్థం మారుతుంది. కొన్ని అక్షరాలు పలకటానికి ఒకే విధంగా ఉన్నా, అర్థాలు. మారతాయి.

బండి ర (ఱ)కు ఇంకో పేరు 'శకట రేఫ'.

ర, బండి ర (ఱ) వినియోగించే పదాలను బట్టి, వాటి అర్థం మారిపోతుంది.

ఉదాహరణకు 'అరుగు' అంటే ఇంటిలో భాగంగా కూర్చునే అరుగు. అదే బండి ర (ఱ) తో కూడిన 'అఱుగు' అయితే అరగటం అని అర్థం.

అరుగు = ఇంటి చూరులో కూర్చునేది.

కారు = ఋతువు

బండి ర (ఱ) తో కూడిన కారు: కాఱు = కారటం, స్రవించు.

తీరు: పద్ధతి

బండి ర (ఱ) తో కూడిన తీరు: తీఱు = నశించు, పూర్తి.

ఇలా ఎన్నో పదాలు బండి ర (ఱ) తో ఉన్నాయి.

కానీ భాషా సరళీకరణ పేరుతో బండి ర (ఱ) వంటి అక్షరాలను మాయం చేశారు.

# గాంధీజీ కలలు కన్న 'గ్రామ స్వరాజ్యం' నిజం చేస్తున్న జగన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సంక్షేమ పథకాల కోసం లక్షల కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారన్న ప్రతిపక్షాల నోళ్లు మూతపడుతున్నాయని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్ల ప్రజలకు పెరిగిన విశ్వాసమే దీనికి కారణమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి మండలం మర్రిపాలెం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తూ, వారితో కాసేపు ముచ్చటించారు. పింఛన్‌తో సైతం పథకాలన్నీ ఇళ్ళకే తీసుకొస్తున్న ప్రభుత్వాన్ని ఇప్పుడే చూస్తున్నాం అంటూ వృద్ధులు మంత్రి అమర్నాథ్‌కు చెప్పటం గమనార్హం. గ్రామాలలో సమస్యలను గత ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్ల తాము అనేక ఇబ్బందులకు గురయ్యామని, గ్రామాలలో కనీస పరిస్థితులు లేని పరిస్థితులలో రోడ్లు, కాలవలతో పాటు ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తమకు ఎంతో మేలు చేసిందని అమర్నాథ్‌కు చెప్పుకున్నారు. ఈ గ్రామంలో రజకులు దోబీఖానా కావాలని కోరారు. వెంటనే మంత్రి స్పందించిదీనికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.

అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిజం చేస్తున్నారనిఅమర్నాథ్ చెప్తూ ప్రభుత్వాన్ని, జగన్మోహన్ రెడ్డిని విమర్శించే ప్రతిపక్షాలు గ్రామాలను సందర్శిస్తే చేసిన అభివృద్ధి ఏమిటో అర్థం అవుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, నాడు నేడు కింద అభివృద్ధి చేసిన పాఠశాల,మెరుగైన



రోడ్లు, కాలువలు, అంగన్వాడీ కేంద్రాలు దర్శనమిస్తున్నాయని స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వమైనా ఇన్ని సౌకర్యాలు కల్పించిందా అని అమర్నాథ్ ప్రశ్నించారు. వీటన్నిటికీ మించి గ్రామీణ ప్రజలలో ఆర్థిక ఇబ్బందులు చాలా వరకు తగ్గాయి అంటే అందుకు జగన్మోహన్ రెడ్డి మాత్రమే కారణమని అమర్నాథ్ అన్నారు. ప్రజాహిత కార్యక్రమాలతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల్లోకి దూసుకుపోతోందని అన్నారు. జగన్మోహన్ రెడ్డితో పోటీ పడటం ఎవరికీ సాధ్యం కాదని అమర్నాథ్ స్పష్టం చేశారు.

# స్వతంత్ర పోరాటంలో అల్లూరి మార్గదర్శి



**విజయనగరం:** భారత స్వాతంత్ర్య పోరాటానికి అల్లూరి సీతారామరాజు ఒక మార్గదర్శిగా నిలిచారని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. అతి పిన్న వయసు లోనే దేశం కోసం త్యాగం చేసి స్వతంత్ర స్ఫూర్తిని రగిల్చిన వ్యక్తిగా చరిత్ర లో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఇలాంటి వీరుల గాథలను భావి తరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు.

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125 వ జయంతిని మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూల మాలలు వేసి జేసీ, డి.ఆర్.ఓ, అధికారులు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో జె.సి మాట్లాడుతూ అల్లూరిలోని నాయకత్వ లక్షణాలను, వారి త్యాగ స్ఫూర్తిని, దేశ భక్తిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. వచ్చే 25 ఏళ్లలో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చూడాలని ఆకాంక్షించారు.

డి.ఆర్.ఓ గణపతి రావు మాట్లాడుతూ ఏమీ ఆశించకుండా దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరుడు అల్లూరి అని అన్నారు. యువత నిస్వార్థంగా ఆలోచించి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మెప్మా పిడి సుధాకర్ అల్లూరి దేశ భక్తిని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి స్ఫూర్తితో హక్కుల సాధనకై ఉద్యమిద్దాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సిపిఎం అనకాపల్లి కార్యాలయంలో ఘనంగా జరిగింది. అల్లూరి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి కె.లోకనాథంలు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

ఈ సందర్భంగా కె.లోకనాథం మాట్లాడుతూ విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం ముందుండి ఉద్యమాలు నిర్వహించారని, గిరిజన ప్రాంతంలో గిరిజనుల హక్కుల కోసం ఉద్యమించారని, 27ఏళ్ళ వయస్సులోనే దేశంకోసం ప్రాణాన్ని త్యాగం చేశారన్నారు. బ్రిటీష్ వారి ఆయుధాలను స్వాధీనం చేసుకొని, అదే బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎదురొడ్డిన సింహస్వప్నం అల్లూరి అని కొనియాడారు. నేటి పాలకులు అల్లూరి స్ఫూర్తికి విరుద్ధంగా గిరిజనుల హక్కులు, చట్టాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. కులం, మతం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తున్నారన్నారు.

జాతీయోద్యమానికి ద్రోహం చేసిన హిందూత్వ శక్తులే నేడు అధికారంలో ఉంటూ ఆ జాతీయోద్యమ లక్ష్యాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఆ నాటి ప్రజల ఆకాంక్షలను కొంత మేరకైనా భారత రాజ్యాంగం ప్రతిబింబిస్తున్నదని, ముఖ్యంగా ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, ఫెడరలిజం, స్వావలంబన అనే లక్ష్యాలను రాజ్యాంగం స్వీకరించిందన్నారు. నేడు ఆ లక్ష్యాలనే దెబ్బ తీసి మళ్ళీ సామ్రాజ్యవాదుల తొత్తుగా దేశాన్ని దిగజార్చడానికి హిందూత్వ శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన వారు స్వాతంత్ర్యోద్యమ చరిత్రను చెరిపేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. పీడిత ప్రజల సమస్యల విముక్తి కోసం పోరాటం చేయడమే ఆయనకి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, వి.వి.శ్రీనివాసరావు, అల్లు రాజు, నాయకులు కె.ఈశ్వరరావు, పి.చలపతి, బి.నూకఅప్పారావు, సిహెచ్.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ స్వాంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళుల్పించారు. ఐటిడిఎ ప్రాంగణంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఐటిడిఎ సహాయ ప్రాజెక్ట్ అధికారి ఎం. వెంకటేశ్వర రావు, పరిపాలన అధికారి హేమలత పూల మాలలు వేసి ఘనంగా నివాళు ల్పించారు. ఐటిడిఎ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డి.వి.ఆర్.ఎం.రాజు, పరిశ్రమల శాఖ ఎ. డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాముల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలి



**విజయనగరం:** ఈవీఎం గోదాముల వద్ద పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలు పాటించాలని, చిన్న పొరపాటు కూడా జరగడానికి వీలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ హెచ్చరించారు. ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలను తగినన్ని అమర్చాలని, మూడు నెలల కాలపరిమితికి సంబంధించిన స్టోరేజిని భద్రపరచాలని చెప్పారు. జేసీ మయూర్ అశోక్‌తో కలిసి నెల్లిమర్లలోని ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ క్రమంలో సీల్ ఓపెన్ చేసి గోదాములను తెరిచారు. జేసీ, ఇతర రెవెన్యూ అధికారులతో కలిసి ఆమె గోదాముల లోపల సందర్శించారు. ఈవీఎంలు, బ్యాలెట్ బాక్సులను, ఇతర ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు.

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని గోదాములు నిర్మించిన తీరుపై ఈ సందర్భంగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కింది భాగంలో గచ్చులు, ఎత్తుపల్లాలు ఉండటాన్ని గమనించిన కలెక్టర్ త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. కొన్ని చోట్ల లైట్లు వెలగకపోగా వాటి స్థానంలో కొత్తవాటిని వేయాలని సూచించారు. లోపల, బయట పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని చెప్పారు. పర్యటనలో భాగంగా ఆ ప్రాంగణంలో ఉన్న పాత, కొత్త గోదాముల్లో కలియ తిరిగారు. ఈ క్రమంలో అక్కడ పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. సరిపడా సిబ్బంది ఉన్నారా, లేరా అని ఆరా తీశారు. అదనపు సెక్యూరిటీ సిబ్బంది అవసరమనుకుంటే తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్వోను ఆదేశించారు. పై అంతస్తుకు వెళ్లే చోట ఇనుప రాడ్లు ఇబ్బందిగా ఉండటాన్ని గమనించిన ఆమె వాటిని తొలగించాలని అక్కడ సిబ్బందికి సూచించారు.


ఆమెతో పాటు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ దేవ్ ప్రసాద్, నెల్లిమర్ల తహశీల్దార్ రమణమూర్తి రాజు తదితరులు ఉన్నారు.

# విప్లవ వీరుడు అల్లూరి విగ్రహ ఆవిష్కరణ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అల్లూరి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు ప్రారంభించారు. మన్యం పులి తెల్ల దొరలను ఎదిరించి పోరాడిన మహా యోధుడు అని స్మరించుకుంటూ నివాళులర్పించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సీతరామరాజు, కార్యాలయ సిబ్బంది, క్షత్రియ సేవాసమితి వేంపాడు వారి ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నం, వైస్ ఎంపీపీలు నానాజీ, ఈశ్వరరావు, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, స్థానిక నాయకులు వైసీపీ కో ఆర్డినేటర్ వీసం రామకృష్ణ, సీరం నరసింహమూర్తి, ఎలమంచిలి తాతబాబు, మనిరాజు పేర్రాజు, మాజీ ఎంపీపీ ధారబాల ఆదిలక్ష్మి, నక్కపల్లి సర్పంచ్ జయ రత్న కుమారి, ఉపమాక ఎంపీటీసీలు బుజ్జి దేవుళ్ళు, కో ఆప్షన్ నెంబర్లు, సర్పంచ్‌లు ఎం.నాగేశ్వరావు, పల్లా రాంబాబు, మొల్లి శ్రీను, శ్రీపతి రాజు, గొర్ల బాబురావు, శేషరత్నం, ఇతర నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొట్టి శ్రీరాములు భవన నిర్మాణ నిర్వాహకులు పి.మూర్తి ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మూర్తి కళాశాలలో విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా సీతారామరాజు, రోశయ్య జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో కే. మోహన్ కృష్ణ, వై.చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా గూడ్స్ షెడ్ సాయిబాబా గుడి వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం వీరుడు సీతారామరాజు ఆశయాలు కొనసాగించాలని బ్రిటిష్ పాలకులు మన్యంలో గిరిజనులపై అరాచకాలు, ఆత్యాచారాలు, దౌర్జన్యాలు చూసి సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది, గిరిజన హక్కుల కోసం బడుగు బలహీన వర్గాలు నిరంతరం పనిచేస్తూ వారికి తోడుగా ఉంటూ నిరంతరం హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు అల్లూరి సీతారామరాజు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని నాగ జగదీష్ అన్నారు.విశాఖ జిల్లాలో కేడీపేట సమాధి వద్ద మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని పర్యాటక రంగంలో నేటి యువతరానికి అల్లూరి సీతారామ రాజు చరిత్రను తెలుసుకోవడానికి ఆ ప్రాంతాన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వాన్ని నాగ జగదీష్ కోరారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, ధనాల విష్ణుచౌదరి, సూరే సతీష్, కుప్పిలి జగన్, మల్ల గణేష్, పిట్ల రాజు, కర్రి మల్లేశ్వరరావు, బుద్ధ భువనేశ్వర రావు, బుద్ధ విశ్వనాథం, సాలాపు నాయుడు, పొలిమేర నాయుడు, సూరిశెట్టి నూక శివ అప్పారావు, కాండ్రేగుల చిన్న, పెంటకోట చంద్ర, షేక్ రియాజ్, కొణతాల బాల, పీలా శ్యామ్, సారిపిల్లి శ్రీనివాసరావు, వానపల్లి కోటేశ్వరరావు, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, విల్లూరి సత్తిబాబు, అఖిల్, రమేష్, బెల్లం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తానాంలో జగనన్న సురక్ష కార్యక్రమం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానాం గ్రామంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిస్మాతంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి పి ఎస్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో అర్హత ఉన్న పలు సాంకేతిక సమస్యలు, ధ్రువీకరణ పత్రాలు, సమస్యలతో సంక్షేమ పథకాలకు నోచుకోని వారికి సమస్యలను జగనన్న సురక్ష ద్వార 11 రకాల సేవలు ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు. పలువురు లబ్ధిదారులకు కుల ఆదాయ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్, జగనన్న సురక్ష ఇన్చార్జి కోటన రాము, తహసిల్దార్ కనకారావు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం, కన్వీనర్సు, వాలంటీర్స్, అధికారులు, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థ వారిని అభినందించిన విశాఖ పోలీస్ కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ ఎలైట్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ద్రోణంరాజు శ్రీవాత్సవ, విశాఖ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మకి , వివేకానంద సంస్థ వారు నిర్వహిస్తున్న సేవలను గురించి తెలియజేయగా, విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా, విక్టోరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న భోజనాలను గురించి, వారు నిర్వహిస్తున్న సేవలను గురించి వివేకానంద సంస్థ వారిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ అధ్యక్షులు, సూరాడ అప్పారావు సీపీకి శ్రీ స్వామి వివేకానంద చిత్రపటం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తోట. దుర్గా ప్రసాద్ రావు, యువజన నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## లీజులు పునరుద్ధరించాలి, గడువు పెంచేందుకు కృషి చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ కు రాష్ట్రంలో కేటాయించిన గనుల లీజులు పునరుద్ధరించి, గడువులు పెంచేందుకు కృషి చేయాలని 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ మంత్రివర్యులు శ్రీ గుడివాడ అమర్నాథ్ గారిని వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలోని గర్భం మైన్స్ ద్వారా మాంగనీసు, సరిపల్లి ఇసుక రీచ్ నుంచి ఇసుకను అనాటి రాష్ట్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ నేడు గడువు ముగిసింది అన్న పేరుతో ఈ లీజులపై గడువు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. స్టీల్ ప్లాంట్ పై కేంద్రం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం ద్వారా వ్యతిరేకించారని కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వమే ఈ విధంగా చర్యలు తీసుకోవడం అత్యంత బాధాకరమని ఆయన వివరించారు. కనుక మీరు ఈ విషయంపై దృష్టి సారించి పరిశ్రమను ఆదుకోవాలని ఆయన కోరారు.

దీనికి స్పందించిన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని వెంటనే ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిపిఎం పార్టీ నాయకులు పి శ్రీనివాసరాజు, వై టి దాస్, యు రామస్వామి, చిరంజీవి, మరిడయ్య పాల్గొన్నారు.

## సురక్ష కాంప్ లో ధృవపత్రాలన్నీ జారీ చేయాలి



**విజయనగరం:** నెల్లిమర్ల మున్సిపాలిటీ పరిధి లో నున్న 1వ వార్డ్ జరజాపు పేట సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్షా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సందర్శించారు. ఎన్ని టోకెన్లు జారీ చేశారు, ఏ ఏ సర్వీసెస్ కోసం వినతులు అందాయని కమీషనర్ ను ప్రశ్నించారు. 580 టోకెన్లు జారీ చేశామని, 566 సర్వీసెస్ కోసం వినతులు అందాయని కమిషనర్ బాలాజీ ప్రసాద్ వివరించారు. ఈ కాంప్ లో 255 ధ్రువ పత్రాలను జారీ చేయడం జరిగిందన్నారు. 20 మొబైల్ ఆధార్ అప్డేషన్లు అయినాయని తెలిపారు. జేసీ మాట్లాడుతూ ధ్రువ పత్రాలను పెండింగ్ పెట్టకుండా అన్నీ కాంప్ రోజునే పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ సముద్రపు రామా రావు, నాగవంశపు డైరెక్టర్ వాసు, ఇతర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### శ్రీ శ్రీ శ్రీ కుంచమాంబ అమ్మవారు పండుగ మహోత్సవములో పాల్గొన్న వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం మాధవధార 50వార్డు లో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ కుంచమాంబ అమ్మవారు పండుగ మహోత్సవములో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి .ఈ మహోత్సవములో 50 వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ గారు,51 వ వార్డు కార్పొరేటర్ రొయ్య వెంకటరమణ గారు,కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను గారు,పేడాడ నర్సింగరావు, పూజారి ఉదయ్ కుమార్ గారు,పప్పల సునీత, వావిలపల్లి వెంకట్రావు, సనపల శ్రీకాంత్, మాధవ యువజన సమాజం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జీవితాన్ని సమగ్రంగా అధ్యయనం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జీవితాన్ని సమగ్రంగా అధ్యయనం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. మంగళవారం ఉదయం ఏయూలో అల్లూరి జయంతిని పురస్కరించుకుని ఏయూ న్యాయ కళాశాల వద్దనున్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం సెంటర్ ఫర్ అల్లూరిసీతారామ రాజు హిస్టరీ-ట్రైబల్ స్టడీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అల్లూరి జీవితం, త్యాగం, ధీరత్వం, కష్టాలు వంటివి నిశితంగా పనిశీలించే ప్రయత్నం జరగాలన్నారు. ఆయన జీవితాన్ని చిన్నారులకు పాఠ్యాంశంగా బోధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం, దాతల సహకారంతో ఈ కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

శాసన మండలి మాజీ సభ్యులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ మేధావుల వేదికగా నిలచే ఏయూలో అల్లూరి అధ్యయన కేంద్రం ఏర్పాటు కావడాన్ని తాము ఆహ్వానిస్తున్నామన్నారు. ఏయూకి అనుబంధంగా పనిచేసిన ఏవిఎన్ కళాశాలలో అల్లూరి చదువుకోవడం జరిగిందన్నారు. గిరిజన చైతన్య స్ఫూర్తిగా అల్లూరి సీతారామ రాజు నిలుస్తారన్నారు. అల్లూరితో పాటు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించి, ప్రాణాలు కోల్పోయిన గిరిజనుల కటుంబాలను గుర్తించి, గౌరవించే విధంగా పనిచేయాలని సూచించారు. అల్లూరి పోరాటం ఎందరికో ప్రేరణగా నిలుస్తుందన్నారు. అల్లూరిని పట్టుకుని, నిర్బంధించి చంపి, దహనం చేసిన మూడు ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తున్న విధానాలను వివరించారు. ఏయూలో అల్లూరి కేంద్రం అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కేంద్రం సంచాలకులు ఆచార్య వి.విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరి స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అల్లూరి ఆదర్శాలను పూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి యువత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన, పోలీసు సూపరింటెండెంట్ అల్లూరి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలదండ వేశారు. అణచివేతకు గురవుతున్న గిరిజనుల పక్షంగా బ్రిటిష్ వారితో పోరాడారని, స్వేచ్ఛ స్వాతంత్ర్యాల ను గూర్చి మన్యం ప్రజలలో అవగాహన కలిగించి విప్లవం లేవదీశారని చెప్పారు. అదే లక్ష్యంతో అందరికీ ఉపయోగంగా ఉండే మన గ్రామం జిల్లా రాష్ట్రానికి ఏమైనా చేయాలన్నారు. పౌరులకు హక్కులతో పాటుగా బాధ్యతలు కూడా ఉంటాయని గుర్తుంచుకోవాలన్నారు. పోలీసు సూపరింటెండెంట్ కె.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ సీతారామరాజు గిరిజన హక్కులను గూర్చి వారికి తెలియజేసి వారిలో స్వాతంత్ర కాంక్ష రగిలించారని చెప్పారు. ఒక్కరూ మన్యం లో జరిగిన ఉద్యమం గూర్చి తెలుసుకోవాలన్నారు. అటువంటి మహాపురుషుల సేవలు, దేశభక్తి స్మరించుకుంటూ వారి బాటలోనే మనం ఉన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పి వెంకటరమణ, అడిషనల్ ఎస్పీ బి. విజయభాస్కర్, అభి రాగ్ సింగ్ రానా నర్సీపట్నం అడిషనల్ ఎస్పీ, ఏటిడబ్ల్యుఓ నాగ శిరీష, ఏబీసీడబ్ల్యుఓ సురేష్, గిరిజన సంక్షేమ పాఠశాలలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నవరత్న పథకాల ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర ఆధ్వర్యంలో 15వ వార్డులో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరిగే గడపగడపకు కార్యక్రమంలో ఆయా వార్డులో ఉండే సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి సచివాలయం పరిధిలో 20 లక్షల రూపాయలు అభివృద్ధికి కేటాయించడం జరిగిందని, తక్షణ అవసరాలు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ నిధులు వినియోగిస్తామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నారని చెప్పారు. నవరత్న పథకాల ద్వారా సంక్షేమం పథకాలు అవినీతి రహితంగా నేరుగా లబ్ధిదారుల అకౌంట్లోకి వస్తున్నాయని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు, అన్ని రంగాల్లోనూ వారు అభివృద్ధి సాధించేందుకు నవరత్న పథకాలు దోహద పడుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ ఛైర్మన్‌లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, నర్సీపట్నం మున్సిపాలిటీ సచివాలయాలు కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, ముస్లిం సంచార జాతులు డైరెక్టర్ చోటి, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో వంగవీటి మోహనరంగా 76వ జయంతి వేడుకలు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం టౌన్ పరిధిలో రామారావుపేట 8వ వార్డు నందు గల వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా వంగవీటి రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ఒక జాతికి మాత్రమే నాయకుడు కాదు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల ఆశాకిరణమన్నారు. ఒక్క బెజవాడకే కాదు యావత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేద ప్రజల ఆశాజ్యోతి అని వంగవీటి మోహన రంగాకి ఒక్క కాపు కులంలోనే కాదు అన్ని కులాలలోనూ అభిమానులు ఉన్నారని మరీ ముఖ్యంగా కార్మిక సంఘాలలో అత్యధిక శాతం అభిమాన సంపాదించుకున్న వ్యక్తి రంగా అని కొనియాడారు. ప్రతిరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏదో ఒకచోట విగ్రహాలు నెలకొల్పి ఆరాధ్య దైవంగా చూస్తున్న ఏకైక వ్యక్తి వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి రాధా రంగా మిత్రమండలి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల సుబ్బన్న, జనసేన నాయకులు పంచాద హరినాథ్, పూడి చక్రవర్తి, అల్లాడ సురేష్, మారిశెట్టి రాజా, మోపాడ చిరంజీవి, తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు అప్పన రమణయ్య, నంగిన రమణ, గొలుసు సత్యనారాయణ, వేమిశెట్టి రాజేష్, బాలేపల్లి కృష్ణారావు, ఉగ్గిన గణేష్, యాదగిరి శేషు, ముత్యాల మోహన్, పరవాడ మోహన్, ముత్యాల సాయి, సూర్య భవానిశంకర్, పూర్ణచంద్రరావు, తను శ్రీరామ్ పరవాడ కళ్యాణ్, పరవాడ హర్ష, చామంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డ్ లో అల్లూరి 125వ జయంతి వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** 87వ వార్డు పరిధి లో లక్ష్మీపురం లో స్వాతంత్ర సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు గారు 125వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ విశాఖ జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిదులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం అయన మాట్లాడుతూ భరత స్వతంత్ర పోరాటంలో ఒక మహాశక్తి అల్లూరి అని ఇతను జరిపిన సాయుధ పోరాటం ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం, సాయుధ పోరాటం ద్వారానె స్వాతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన యోధుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, దుగ్గపు రాజేంద్ర, కడుపుట్ల శ్రీను సిరసపల్లి బాబురావు, మరియు లక్ష్మీపురం ప్రజలు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుకె లో 3నుండి 7వతారీఖు వరకు ఎన్ ఈ పి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జెఎన్‌టియుకె ప్రాంగణంలోని ఇంక్యుబేషన్ సెంటర్, ఐఐఐపి&టి, ఎఫ్‌డిసి మరియు యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ కంపెనీ సహకారంతో ఇంజనీరింగ్ విద్యార్థులకు 'ఫ్రంట్-ఎండ్ వెబ్ డిజైన్ యూజింగ్ హెచ్‌టిఎంఎల్, సిఎస్ఎస్, జెఎస్ అండ్ యాంగ్యులర్ జెఎస్' అనే అంశంపై స్టూడెంట్ ఎనేబిల్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్ఈపి)ను ది.03.07.2023 నుండి ది.07.07.2023 వరకు ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. జెఎన్‌టియుకె సెనేట్ హాలు నందు జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.జి.ఏసురత్నం, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొ.కె.వెంకటరెడ్డి, అడ్వయిజర్ ప్రొ.జెవిఆర్.మూర్తి, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెల్ (ఎఫ్‌డిసి) డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు, వెబ్ డెవలప్‌మెంట్ సెల్ (డబ్ల్యుడిసి) స్పెషల్ ఆఫీసర్ ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి, సిఎస్ఈ విభాగాధిపతి ప్రొ.ఓ.శ్రీనివాసరావు, ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి కె.ఝాన్సీరాణిలు ఆధ్వర్యం వహిస్తున్నారు.

స్టూడెంట్ ఎనేబిల్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా విద్యార్థులకు హెచ్‌టిఎంఎల్, సిఎస్ఎస్, జావా స్క్రిప్ట్‌లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ శిక్షణలో విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు, క్విజ్ పోటీలు, వెబ్ పేజీల రూపకల్పనపై పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు స్వయంగా వెబ్‌పేజీలను రూపొందించడం సులభతరం అవుతుందని తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడేలా భవిష్యత్తులో మరిన్ని ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు ముఖ్యంగా ఉద్యోగ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, మంచి ఆధునిక సాంకేతికతకు సంబంధించిన కంపెనీలలో అధిక వేతనంతో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఇన్ఫోసిస్ సంస్థ వివిధ అంశాలపై సర్టిఫికేషన్ పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చుకుని ఆధునిక సాంకేతికతతో కూడిన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో యుసిఇకె అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్ రెడ్డికి బీజేపీ జాతీయ స్థాయిలో కీలక పదవి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఇటీవలే బీజేపీలో చేరిన సంగతి తెలిసిందే. ఆయన సుదీర్ఘమైన రాజకీయ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని బీజేపీ హైకమాండ్ అయనకు తగిన బాధ్యతలను అప్పగించింది. బీజేపీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా ఆయనను నియమించింది. తద్వారా ఆయన సేవలను జాతీయ స్థాయిలో ఉపయోగించుకోనుంది. కిరణ్ కుమార్ రెడ్డి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని హైకమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది.

## 14జూనియర్ కళాశాలల్లో నాడునేడు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జూనియర్ కళాశాలలో చేపట్టిన నాడు-నేడు పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో ఉన్న 14 జూనియర్ కళాశాలల్లో చేపట్టిన నాడు నేడు పనుల పురోగతిపై జిల్లా కలెక్టరు కృతికా శుక్లా కలెక్టరు కార్యాలయంలో ఇంటర్మీడియట్ అధికారులు, ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్, సమగ్ర శిక్ష అభియాన్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో నాడు నేడు కింద 14 జూనియర్ కళాశాలల్లో అదనపు తరగతి గదులు, ఎలక్ట్రిఫికేషన్, ఆర్ఓ ప్లాంట్, మరుగుదొడ్లు ఇతర మౌళిక సదుపాయాల కల్పన పనులు చేపట్టడం జరిగిందన్నారు.

ఇంటర్మీడియట్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని జూనియర్ కళాశాలల్లో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టరు తెలిపారు. ప్రాముఖ్యంగా విద్యార్థులు ఎన్రోల్మెంట్, డ్రాప్ అవుట్ విద్యార్థులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె తెలిపారు.

సమావేశంలో ఆర్ఐవో జీవీ.నూకరాజు, సమగ్ర శిక్ష అభియాన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నటరాజన్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రంగా ఉండి ఉంటే రాజకీయాల్లో పెను మార్పులు జరిగేవి

**మొవ్వ, జులై 4(ఆర్ ఎన్ ఐ ):** వంగవీటి మోహన్ రంగా బతికి ఉంటే నేటి రాజకీయాల్లో పెను మార్పులు జరిగేవని పామర్రు మాజీ ఎమ్మెల్యే డి.వై.దాసు అన్నారు. ఈ రోజు కీ. శే. వంగవీటి మోహన రంగా జయంతిని పురస్కరించుకుని మొవ్వ మండలం మొవ్వపాలెంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం దాస్ మాట్లాడుతూ రంగా ఎప్పుడు కుల రాజకీయాలు చేయలేదని, పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాల తరపున తిరుగులేని వర్గ పోరాటం చేశారన్నారు. ఆయన ఇప్పటివరకు ఉన్నట్లయితే ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకునేవన్నారు. ఆయన చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దాస్ పిలుపునిచ్చారు. అన్యాయాలు, అక్రమాల పట్ల వ్యతిరేక పోరాటం చేస్తూ పేద ప్రజల పక్షాన నిలిచిన వంగవీటి రంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా మొవ్వ పాలెం వచ్చిన మాజీ ఎం.ఎల్.ఏ డి.వై. దాస్‌ని గ్రామ ప్రముఖ యువ నేత చలాది మల్లికార్జున వరప్రసాద్ నేతృత్వంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.



వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన డి వై దాస్, ఇతర గ్రామ ప్రముఖులు

ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి వాసు, మొవ్వ శ్రీనివాస్ రెడ్డి, మెరుగ కార్తీక్, జొన్నలగడ్డ కేశవరావు, కొత్తూరు భరత్, గ్రామ ఉపసర్పంచ్ అల్లాడిశెట్టి రాఘవయ్య, చలమలశెట్టి ఉమామహేశ్వరరావు, చలమలశెట్టి బ్రహ్మేశ్వరరావు, చలమలశెట్టి సుబ్బయ్య, చలాది రాము, నూకల సుబ్బయ్య, వడ్డీ కాంతారావు, కొండాయిగుంట సుబ్బారావు, విన్నకోట మడేల్, చలాది వీరవెంకయ్య, బాదర్ల లక్ష్మయ్య, చలమలశెట్టి సీతారామాంజనేయులు, చలాది శివరాంప్రసాద్, చలాది వీర లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్న మహనీయుడు అల్లూరి: డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

**విజయనగరం:** స్వర్గస్థులైన మహనీయుల త్యాగాలు, వారి జీవిత చరిత్రలను నేటి తరం వారు తెలుసుకొని స్ఫూర్తి పొందడానికే వారి విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటున్నామని చెప్పారు. తెలుగు వారందరి హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు జిల్లా యంత్రాంగం, అల్లూరి సేవా సమితి ఆధ్వర్యంలో దాసన్నపేట రింగు రోడ్డులోని అల్లూరి కూడలి వద్ద మంగళవారం నిర్వహించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్, మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు తదితరులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి స్పీకర్ జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి నిలిచి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అల్లూరి అని పేర్కొంటూ ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, ఆజాద్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎందరో సమరయోధులు వేర్వేరు పద్ధతుల్లో పోరాటాలు చేశారని, అల్లూరి కూడా సాయుధ పద్ధతుల్లో బ్రిటిష్ వారిని ఎదురొడ్డి వారికి సవాల్‌గా నిలిచారని పేర్కొన్నారు. వారి స్ఫూర్తితో ఎందరో స్వాతంత్ర్య సమరంలో



పాల్గొన్నారని గుర్తుచేశారు.

రాష్ట్రంలో అతిపెద్ద అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనని చెప్పారు. ఎందరో సమరయోధుల త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్య ఫలాలను సమాజంలో అన్ని వర్గాలకు సమానంగా అందజేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే అందరికీ విద్య, వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టారని తెలిపారు. అవినీతి, లంచగొండతనానికి తావులేని విధంగా పారదర్శకంగా కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు.

నగరంలో దాసన్నపేట రింగురోడ్డులో అల్లూరి విగ్రహం ఏర్పాటుచేసి కూడలికి ఆయన పేరిట నామకరణం చేయాలని కోరిన మీదట గత ఏడాది అల్లూరి కూడలిగా నామకరణం చేశామన్నారు. గిరిజన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ నగదు పారితోషికాలు అందజేసేందుకు అల్లూరి సేవా సమితి ముందుకు రావడంపై అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలను పేదల కోసం చేపట్టాలని కోరారు. విగ్రహం ఏర్పాటు చేసిన కూడలిని శాశ్వతంగా నిర్వహణ చేపట్టేందుకు వచ్చిన పోర్టు సిటీ స్కూల్ యాజమాన్యాన్ని, స్కూల్ ఛైర్మన్ కె.ఏ.ఆర్.రాజు(శివ) ను అభినందించారు.

అల్లూరి సేవాసమితి ద్వారా ఎస్.కోట, అనంతగిరి, రామభద్రపురం మండలాలకు చెందిన నలుగురు గిరిజన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5000ల వంతున నగదు పారితోషికాన్ని అందజేశారు.

జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు మాట్లాడుతూ నాటి సమరయోధులు ఎంతో పోరాడి సాధించిన స్వాతంత్ర్య పరిమళాల విలువ నేటి తరం వారికి తెలియాల్సి వుందని పేర్కొన్నారు. నగర మేయర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ అల్లూరిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందంజ వేయాలన్నారు. డిప్యూటీ మేయర్ లయ యాదవ్, పర్యాటక అధికారి లక్ష్మీనారాయణ, సహాయ మునిసిపల్ కమిషనర్ ప్రసాదరావు, కార్పొరేటర్ మురళి, అల్లూరి సేవాసమితి ప్రతినిధులు సుధాకర్ రాజు, శివాజీ, రామరాజు, రాంబాబు, సూర్యనారాయణరాజు, జి.ఎస్.ఎన్.రాజు, వర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అల్లూరి సీతారామరాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**తెలుగు వారి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అల్లూరి సీతారామరాజని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున అన్నారు. మంగళవారం ఉదయం స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఆయన జన్మస్థలం పాండ్రంగి లో ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పాండ్రంగి లో జన్మించారని, అటువంటి ప్రాంతంలో మనమందరం ఉండడం అదృష్టమని అన్నారు. అల్లూరి సీతారామరాజు 27 సంవత్సరాల వయసులో ఎన్నో ప్రదేశాలు తిరిగి ఎంతో విజ్ఞానాన్ని సంపాదించి స్వాతంత్ర ఉద్యమంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారాని తెలిపారు. స్వాతంత్రం కోసం పోరాటం చేస్తూ ఉద్యమంలోనే మరణించిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు. అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర యువకులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా రాష్ట్రంలోనూ ఆయనకి ఘనమైన నివాళులు అర్పిస్తున్నారని తెలియ జేశారు. అల్లూరి నడిచిన బాట ఆయన చేసిన ఉద్యమం భావితరాలకు దిక్సూచిగా ఉపయోగ పడతాయని అన్నారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మన సమస్యల నుండి బయట పడాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. పాండ్రంగిలో మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పాండ్రంగి ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.. ఎందరో గొప్ప గొప్ప మేధావులను మన తెలుగు నేల కన్నదని తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు పుట్టింది పాండ్రంగి లోను, పెరిగింది భీమవరంలో అయినా గిరిజనుల సమస్యలపై పోరాటం చేశారని తెలిపారు. అల్లూరి జీవిత చరిత్ర యువతకు ఎంతో ఆదర్శమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం పీ డీ ఓ యమ్. విజయకుమార్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, యమ్ పీ పీ కె.రాంబాబు, జడ్పిటిసిలు ఎస్ గిరిబాబు, జి వెంకటప్పడు, కోరాడ వెంకటరావు, ఎంపీటీసీపీ నారాయణమ్మ, పి ఝాన్సీ సర్పంచ్ , తాసిల్దార్ టి శ్రీవల్లి, జిల్లా అధికారులు, మరియు పాండ్రంగి గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమత కళాశాలలో వన్ ప్లస్ రోడ్ ట్రిప్ కార్యక్రమానికి విశేష స్పందన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమత కళాశాలలో వన్ ప్లస్ మొబైల్ వారి రోడ్డు ట్రిప్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి సంచార వాహనంలో వన్ ప్లస్‌లో వివిధ రకాలైన టాబ్స్, సెల్ ఫోన్స్, ఇయర్ బడ్స్, బ్లూటూత్ వంటి ప్రాడక్ట్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థుల సందర్శనార్థం పొందుపరిచారు. వన్ ప్లస్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు. అలాగే క్విజ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల ఫోటోలతో ప్రింట్ చేసిన టీ షర్టు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్



ప్రొఫెసర్ ఎస్.విజయ రవీంద్ర, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ జి . శ్రీనివాసరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

PAPER PUBLICATION
NOTICE
(U/or 05 rule 20 of CP.C)

District- Purba Medinipur
In the Court of District Delegate at Contai

**Probate Case No-918/2021**

Sri Rajkumar Bera, S/o- Sri Dilip Kumar Bera, of Village & P.O.- Junboni, P.S.-Contai, Dist-Purba Medinipur .......Petitioner.

**Versus**

All the Villagers of Junboni and Allalpur Mouza under Contai P.S of Purba Medinipur District & Others............O.Ps.

To 6(Kha) Sri Pradip Kumar Bera, S/o Late Bishnupada Bera, of Village & P.O-Junboni, P.S-Contai, Dist- Purba Medinipur, now at present residing At Door No-61-4-48/1, Venkannapalem P.O.- Malkapuram, Vishakapatnam, 530011, Andhra Pradesh.

Whereas the above named petitioner has instituted the aforesaid Probate Case against you for Letter of Administration of the Will. But in spite of sending notices from Ld. Court so many times through ordinary way and / or by registered post by the above named Ld. Court in the aforesaid Probate case. You have willfully avoided the notices of the Ld. Court and also failed to appear before the Ld. Court. Therefore an application under order 5 rule 20 of C.P.C was filed by the Petitioner and the Ld. Court allowed the same. As such, if you have any objection. regarding the probate case, you are hereby directed to appear before the Ld. Court on 09.8.23 at 10.30 AM. personally or through your Ld. Lawyer. Failing which or in default of your presence, the Probate Case will be heard and decision will be made in your absence in accordance with law.

Given under my signature and seal of Court by this **1st** day of July 2023.

**(Ka) Schedule**

1) Dist- Purba Medinipur, P.S-Contai, Mouza Junboni, J.L. No.- 107

Plot No. 1183 Bastu 6.8dec
Plot No. 1184 Doba 6.6dec
Plot No. 1185 Doba 18dec
Plot No. 1177 Bastu 2.201dec
Plot No. 1208 Bastu 2.7dec
Total 20.101dec

2) Dist-Purba Medinipur, P.S-Contai, Mouza - Alalpur, J.L. No.- 109
Plot No. 830/1434 Bastu 1.8dec
Plot No. 818 Dhosa 27.006dec
Plot No. 820 Doba 4:2dec
Plot No. 821 Doba 4.8dec
Total 37.806dec

By Order

Sheristadar, of
District Delegate at Contai











క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813,
7981904385


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.